APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 22- 08- 2025 | సంపుటి : 16 | సంచిక : 2 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



విధివిధానాలు లేని సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల

2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

# కాళేశ్వరం నివేదికను ఎందుకు బయట పెట్టారు

- కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు
- విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్
- ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు?
- చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపునవాదనలను సుప్రీం కోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జారీ చేసిన జీఓను కొట్టేయాలని కోర్టుకు విన్నవించారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో తెలిపారు. కాళేశ్వరం నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని అప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. రాజకీయవ్యూహంతోనే జస్టిస్ ఘోష్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని, వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి

మిగతా 2వ పేజీలో..



# మూసీ పేరుతో దోపిడీ

## మరోమారు రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు


**హైదరాబాద్- నీలగిరివార్త :**

మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకోవడానికి సిద్ధమవుతోందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు మండిపడ్డారు. నాడు కేసీఆర్ ప్రభుత్వం మూసీ అభివృద్ధి కోసం అన్ని ఏర్పాట్లు- చేసి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను భారీగా పెంచి దోపిడీకి తెరలేపిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి నీటిని హైదరాబాద్‌కు దగ్గరలోని కొండపోచమ్మ సాగర్‌కు గత ప్రభుత్వం తీసుకొచ్చిందన్న ఆయన.. అక్కడి నుంచి గండిపేట చెరువుకు తరలించడానికి 2022లోనే రూ. 1,100 కోట్లతో ఆమోదం తెలిపినట్టు- గుర్తు చేశారు. మూసీలోకి చేరే 2000 ఎంఎల్డీ మురుగునీటి శుద్ధి కోసం 36 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసినట్లు- తెలిపారు. నాగోల్ ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల మేర సుందరీకరణ

మిగతా 2వ పేజీలో..

# సభలు సర్‌పోయాయి!

- పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా
- బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం
- విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు గురువారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. నెలరోజుల ఈ సమావేశాలు ఆరంభం నుంచి కీలకమైన చర్చలకు వీల్లేకుండా, అత్యంత కీలకమైన ప్రజా సమస్యల ప్రస్తావన లేకుండా ముగిశాయి. సెషన్ జులై 21న ఆరంభం అయింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సంబంధిత ఓటర్ల జాబితా సవరణల (సర్) అంశం ఆది నుంచి అంతం వరకూ వివాదాస్పదం అయింది. ఈ సర్ ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున ఓట్లచోరీ జరిగిందని, దీనిపై ముందుగా చర్చ జరగాల్సిందే నని కాంగ్రెస్ సారథ్యంలో ఆప్ మినహా ఇతర పార్టీలు ఒక్కటిగా నిలిచి పట్టు పట్టాయి. అయితే ఎన్నికల సంఘం వ్యవస్థాగత అంశం. పైగా దీనిపై విచారణ ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి ప్రస్తావన కుదరదని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఉభయ సభలు దాదాపుగా ప్రతి రోజు వాయిదా పడుతూ వచ్చాయి. సభ్యుల నినాదాలు, పరస్పర ఆరోపణల నడుమ చివరికి వాకౌట్ల మధ్యనే ప్రభుత్వం 14 బిల్లులను ప్రవేశపెట్టింది. వీటిలో 12 బిల్లులకు ఆమోదం దక్కింది. అత్యంత కీలమైన బిల్లులు కూడా

మిగతా 2వ పేజీలో..



# యూరియా కోసం రైతుల అష్టకష్టాలు

- సొమ్మసిల్లి పడిపోయిన రైతు..
- తలకు గాయాలు

**మహబూబాబాద్- నీలగిరివార్త :**

రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలుపడుతున్నారు. తెల్లవారుజామునే సహకార కేంద్రాల వద్దకు

మిగతా 2వ పేజీలో..



# కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

- తెలంగాణ ఇచ్చిన సంగతి మర్చి పోయావా
- యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా.. అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన

మిగతా 2వ పేజీలో..

# తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

- కుట్రదారులే వేధింపులకు గురి చేస్తే ఎలా
- సింగరేణి కార్మికులకు కవిత బహిరంగ లేఖ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీబీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారని కవిత తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న కవిత ఈ మేరకు సింగరేణి బొగ్గు గని కార్మికులకు బహిరంగ లేఖ రాశారు. టీ-బీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకంట్ల కవితను ఆ పదవి నుంచి సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తొలగించారు. ఆమె స్థానంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత

మిగతా 2వ పేజీలో..

# మేడారంలో 40కోట్లతో స్మృతివనం

- మంత్రులు సీతక్క, లక్ష్మణ్ వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :**

మేడారం గ్రామంలో దాదాపు రూ. 40 కోట్ల వ్యయంతో 29 ఎకరాల విస్తీర్ణంలో సమ్మక్క, సారలమ్మ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు తెలియ చేశారు. గురువారం సచివాలయంలో వారు మాట్లాడుతూ, వచ్చే జనవరి 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు గతంలో మరెప్పుడూ లేనివిధంగా రూ. 150 కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈసారి జాతరకు ముందస్తుగా నిధులు మంజూరు చేయడం వల్ల సకాలంలో జాతర పనులు పూర్తవుతాయని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ల వివిధ చరిత్ర వారి పోరాటాలు, గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మేడారం గ్రామంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ప్రత్యేకంగా స్మృతి వనాన్ని నిర్మిస్తున్నట్టు- మంత్రి ధనసరి అనసూయ వెల్లడించారు. మేడారంలో జంపన్న వాగు నుండి మేడారం గద్దెల వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డు ను విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. దీనితో పాటు అమ్మవార్ల గద్దెల చుట్టూ విస్తరణ, అభివృద్ధి పనులను ఆదివాసీ పూజారులతో చర్చించి చేపట్టనున్నట్టు- తెలిపారు. గత జాతర ఏర్పాట్లకు రూ. 110 కోట్లు- కేటాయించగా ఈసారి జరిగే జాతరకు రూ. 150 కోట్లు కేటాయించడం

మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సాధారణం : మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు సర్వసాధారణమని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సాధారణ వర్గ విభేదాలను ప్రతిపక్షాలు తప్పుడు కోణంలో చూస్తూ.. తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఏ పార్టీలో అయిన వర్గ విభేదాలు ఉంటాయని, సమయాన్ని బట్టి అవి బయటకు వస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె గురువారం మాట్లాడారు. వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్ ముంపునకు గురవుతుండడానికి నాలాల ఆక్రమణే కారణమని గుర్తించినట్లు పేర్కొన్నారు. వాటికి సంబంధించి సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరంగల్‌ను ముంపు ప్రాంతాలు లేని నగరంగా మార్చుతామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

## యూరియా కోసం రైతులకు అగచాట్లు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**నల్లగొండ- నీలగిరివార్త :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుంచి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిలో భాగంగానే ఇప్పుడు యూరియా కష్టాలు

మిగతా 2వ పేజీలో..

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం
- రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో అభివృద్ధి
- పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు
- డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీ
- మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పు
- వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ...నాలా చట్టానికి ఆమోదం
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి- నీలగిరివార్త :**

మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ. 904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లికింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార భాషా సంఘం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పునకు ఆమోదం తెలిపింది. జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీకి ఆమోదం తెలపగా.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్‌కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని.. దీని ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు

మిగతా 2వ పేజీలో..



# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- కాంగ్రెస్‌పై కావాలనే విష ప్రచారం
- మంత్రి తుమ్మల

**హైదరాబాద్-నీలగిరివార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నదని, యూరియా విషయంలో కావాలనే బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారం చేస్తున్నదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. యూరియా సరఫరాపై బీజేపీ అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావుకు పలుకుబడి ఉంటే కేంద్రం నుంచి యూరియా తెప్పించాలని డిమాండ్ చేశారు. అయితే ఆయనకు అంత పలుకుబడి ఉందని తాను అనుకోవడం లేదని చెప్పారు. దేశవ్యాప్తంగా యూరియా సమస్య

మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు..నీ తండ్రి కేసిఆర్,నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు.మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. అంటూ ఫైర్ అయ్యారు.

## యూరియా కోసం రైతుల అష్టకష్టాలు

మొదటిపేజీ తరువాయి..

చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. కాంగ్రెస్ అసమర్ధ పాలనలో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు సాగును పండుగలా చేసిన రైతులు కాంగ్రెస్ ఏలుబడిలో ఒక్క యూరియా బస్తా కోసం రక్తం చిందించాల్సిన దుస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. సాగు నీళ్లు ఇవ్వరు, కరెంట్ సరఫరా చేయరు, కనీసం ఎరువులు, పురుగు మందులు కూడా అందించడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా బస్తాల కోసం రైతులు యుద్ధం చేయాల్సిన దారుణ పరిస్థితులు నేడు రాష్ట్రంలో నెలకొన్నాయి. ఇప్పటికైనా రైతుల కష్టాలను చూసి సరిపడా యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

మొదటిపేజీ తరువాయి..

ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం యూరియాను దిగుమతి చేసుకోలేకపోతున్నదని వెల్లడించారు. యూరియాను దాచుకుని తాము ఏం చేసుకుంటామని ప్రశ్నించారు. పదేపదే రాంచందర్ రావు విమర్శలు సరికాదన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. యూరియాపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడాలన్నారు. కేంద్రాన్ని ఒప్పించి రాంచందర్‌రావు యూరియా తెప్పించాలని కోరారు. యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిందంతా చేస్తున్నామన్నారు. కేంద్రం కూడా సహకరించాలని కోరారు. రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలని చెప్పారు. అత్యవసరాన్ని గుర్తించి యూరియాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సభలు సర్‌పోయాయి!

మొదటిపేజీ తరువాయి..

ఆమోదం పొందాయి. దేశంలో ఆన్‌లైన్ గేమ్స్, సంబంధిత యాప్స్‌పై నిషేధ బిల్లు , సముద్ర జలాల రవాణా సంబంధిత బిల్లు ఆమోదం పొందాయి. రెండు సభలలోనూ సర్ ఎటువంటి చర్చకు వీలులేకుండా అజెండాలకు అడ్డం పడింది. గురువారం చివరి రోజున ఉదయం 11 గంటలకు ముందుగా లోక్‌సభ ఓ సారి సర్ అంశంపైనే వాయిదా పడింది. తరువాత 12 గంటకు కూడా ఇదే పరిస్థితి సాగింది. మధ్యాహ్నం తరువాత స్పీకర్ ఓం బిర్లా లాంఛనపూర్వకంగా ఈ సెషన్ ముగింపు ప్రసంగం చేసి తరువాత సభ నిరవధిక వాయిదా విషయాన్ని ప్రకటించారు.

## తనపై మరిన్ని కుట్రలు చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

కొప్పుల ఈశ్వర్‌ను కేటీఆర్ నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో అన్నాచెల్లెళ్ల మధ్య పోరు మరింత తీవ్రంగా మారినట్లు అయింది. అయితే కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులకు గురువారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పదేళ్ల కాలంలో టీ–బీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోన్నది అని అన్నారు.

## మేడారంలో 40కోట్లతో స్మృతివనం

మొదటిపేజీ తరువాయి..

పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్ లు ధన్యవాదాలు తెలియ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ– సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు– మంజూరు చేసిందని సీతక్క తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సాధారణం

మొదటిపేజీ తరువాయి..

నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం నివేదికతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమాలు బట్టబయలయ్యాయని మంత్రి సురేఖ విమర్శించారు. నివేదికలో మాజీ సీఎం కేసీఆరే.. ప్రధాన సూత్రధారిగా తేలిందని ఆరోపించారు. నివేదికలో నిజాలు బయటపడ్డ బీఆర్ఎస్ నేతలు ప్రజలకు కళ్ళబుల్లి మాటలు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు రాష్ట్ర ప్రజలకు విష ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్న కేంద్రం నుంచి యూరియా తేలేకపోయారని విమర్శించారు. తెలంగాణలో మోదీ భజన చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి రైతుల మీద లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీపై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు తమ వైపే ఉన్నారని కొండా సురేఖ స్పష్టం చేశారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ ఉద్యమానికి భారీ స్పందన వస్తోందని తెలిపారు. దొంగ ఓట్లతోనే అన్ని రాష్ట్రాల్లో బీజేపీ గెలుస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీకి మొదటి నుంచి తెలంగాణ అంటే ఇష్టం లేదని.. అందుకోసమే రాష్ట్రానికి యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. యూరియా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి : మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

**ఖమ్మం- నీలగిరివార్త :** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం తిరుమలాయపాలెం మండలంలో రహదారినిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిని ఎక్కడ తగ్గనివ్వకుండా ప్రభుత్వం పని చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.. ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేతలు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుభరోసా రూ.10 వేలు ఇస్తే.. తమ ప్రభుత్వం రూ.12 వేల చొప్పున 9 రోజుల్లో 9 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. పేదలకు గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేక



పోయిందని, ఈ ప్రభుత్వం 7 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేసిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని పొంగులేటి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు అనేక సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో కోళ్ల ఫారాల్లో, రైస్ మిల్లుల్లో హాస్టల్స్ నిర్వహిస్తే.. ఈ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతును రాజు చేసే పనిలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుటుందని వివరించారు. ధరణిని ఎత్తివేసి,భూభారత్ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు మేలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజలే అండగా ఉన్నారని పొంగులేటి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతక ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. కేంద్రం తెలంగాణను నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. యూరియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గత కొన్ని నెలలుగా కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని బీజేపీ బద్నాం చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు రాష్ట్రంలో రైతులు కష్టాలు పడుతుంటే.. చూస్తున్నారు తప్ప ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. త్వరలోనే రైతులకు యూరియాను సరఫరా చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు.

# కాళేశ్వరం నివేదికను ఎందుకు బయట పెట్టారు

మొదటిపేజీ తరువాయి..

డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్‌రావుకు అందించలేదని న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారా? పిటిషనర్లకు 8 సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని అంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమైన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారు అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

## మూసీ పేరుతో దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

పనులు పూర్తి చేయడంతో పాటు– ఉప్పల్ భగాయత్‌లో శిల్పారామాన్ని ఏర్పాటు– చేసినట్లు– వివరించారు. మూసీ అభివృద్ధి కోసం అన్నీ సిద్ధం చేసి రూ.16,000 కోట్లతో మాస్టర్ ప్లాన్, డీపీఆర్ తయారు చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం అంచనాలను రూ.1.50లక్షల కోట్లకు పెంచి దోపిడీకి పాల్పడుతోందని కేటీ–ఆర్ ఆరోపించారు. ప్రజాధనం దోపిడీని కచ్చితంగా అడ్డుకుంటామన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు

మొదటిపేజీ తరువాయి..

అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండి పడ్డారు.రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని అన్నారు. నల్లగొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎకరానికి రూ.20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధార పడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కెసిఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారు. వ్యవసాయ రంగం పై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారు. కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు.

## ఏపి కేబినేట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగపడ నుందని వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలి పిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఇక, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం మార్పు చేసే నాలా చట్టాన్ని రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. భూ మార్పిడి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధి కి వినియోగించాలి... గుం టూరులోని మున్సిపల్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి, ఎకరానికి 1000 రూపాయల చొప్పున దీన్ని 99 సంవత్సరాలు పాటు– పొడిగించుకునే వెసులుబాటు– కల్పిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.. 44 ప్యాకేజీ ప్రకారం అమరావతిలో పనులనే బిడ్డర్ల కు ఇవ్వటం కోసం ఆమోదం లభించింది.. అమరావతి రాజధాని చుట్టూ ఉన్న 25 గ్రామాల పరిధిలో రాజధాని తో సమానంగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఆమోదం తెలిపారు.

# యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

- చోద్యం చూస్తున్న అధికారులు
- సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్

**నీలగిరివార్త- మిర్యాలగూడ:**

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎరువుల కొరత రోజు రోజుకు తీవ్రమవుతోందని. అవసరమైన యూరియా అందకపోవడంతో రైతన్న పరిస్థితి అగమ్యగోచరంగా తయారై యూరియా ల కోసం రోజంతా లైన్లో నిలబడాల్సిన దుస్థితి వచ్చిందని సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ పేర్కొన్నారు.. ఇది ముమ్మాటికి పాలకుల వైఫల్యమని కేంద్ర రాష్ట్ర పాలకులు ఒకరిపై ఒకరు నెపం మోపుతూ కాలయాపన చేస్తూ రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నరేంద్రమోడీ తలకెత్తుకున్న విధానాల తాలూకు దుష్పరిణామమే కారణం తప్ప వేరేకాదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎరువులపై రైతులకిచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్రం బడ్జెట్‌లో నిధులను దిగ్గోసిందని పైగా తన దుర్మార్గం నుంచి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం,



ప్రజల ఆరోగ్యం అనే సుభాషితాలను లంకించుకుందని వారు ఏద్దేవా చేశారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రానికి దాదాపు 9.80 లక్షల టన్నుల యూరియా అవసరముండగా 5.32 లక్షల టన్నులే సరఫరా చేసింది. అంటే దాదాపు సగానికి సగం కొరత రైతులను వెంటాడుతొందని దాని ఫలితం ఈ రోజు రైతాంగం పడుతున్న కష్టాలే అని పేర్కొన్నారు.ఈ యేడు ముందస్తు రుతుపవనాల రాకతో రైతులు ఎంతగానో సంతోషడ్డారని ముందుగానే ఖరీఫ్‌కు మొగ్గుచూపారు. పంట లేసి రెండు నెలలు కావస్తున్నా ఎరువుల సరఫరాలో కేంద్రం మీనమేషాలు లెక్కిస్తోందని తెలిపారు. ఏ విషయం లోనైనా సరే నష్టం జరిగితే ఊరుకోం, ప్రశ్నిస్తాం, నిలదీస్తాం' అని చెప్పిన బీఆర్ఎస్ కూడా కేంద్రంపై నోరు మెదపడం లేదు.అధికారంలో లేమనేధోరణిలో ప్రతిపక్షం,కేంద్రంతో సంప్రదింపులకు ఒకేగానీ సమరానికి నై అంటున్న అధికారపక్షం,మధ్యలో నష్టపోతున్నది మాత్రం పేద రైతాంగం.ఎందుకంటే, ఢిల్లీలో విన్నపాలు, వినతి పత్రాలతో సరిపెట్టిన రాష్ట్ర సర్కార్ స్పష్టమైన కార్యాచరణకు దిగకపోవడం రైతులకు పరోక్షంగా నష్టం చేయడం లాంటిదని రాజకీయ పార్టీల విధానాన్ని విమర్శించారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు పిల్లుట్లసైదులు, రామకృష్ణ, గోవిందరెడ్డి, సైదమ్మ, వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్, కృష్ణయ్య, శ్రీనివాస్, నాగేశ్వర్రావు, ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

# విధివిధానాలు లేని సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

భారత్ రాష్ట్ర సమితి ఉరఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఓ వెలుగు వెలిగిన సంగతి తెలిసిందే. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపకుడు కేంగర్ల మల్లయ్య, అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డిల నడుమ అగ్గిరజేసిన అనేక ఘటనలకు ఆ సంఘం మాత్రమే కాదు కోల్ బెల్ట్ సమాజమే సాక్ష్యంగా నిలుస్తుంది. సంఘం గౌరవ అధ్యక్షురాలిగా కొనసాగిన ఎమ్మెల్సీ కవిత తన అన్న మాజీ మంత్రి కేటీఆర్ నడుమ తలెత్తిన మనస్పర్థలు అధికారం కోసం వారింట పుట్టిన నిప్పురవ్వలు అడవిలో అగ్ని ధ్వానంల కల్వకుంట్ల కుటుంబంలో కలహాలను బయటకు తేవడం కనిపిస్తుంది. గౌరవ అధ్యక్షురాలిగా కొనసాగిన కవిత స్థానంలో కొత్తగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను తెరమీదికి తేవడం ముమ్మాటికి సంఘాన్ని బలహీనపర్చడం తప్ప మరొక్కటి కాదు అంటున్నారు సింగరేణి చీకటి సూర్యులు. మాజీ మావోయిస్ట్ గా పేరు ఉద్యమాలలో భాగస్వామ్యంతో బ్యాలెట్ బాక్స్ వైపు అడుగులు వేసిన కొప్పుల ఈశ్వర్ రాజకీయాల్లో ఎదిగి ఓ వెలుగు వెలిగిపోయారు. కార్మికుల హక్కుల కోసం పోరు చేసిన అనుభవం ఉన్న కొప్పుల




ఏరియా స్థాయి నాయకులు, గులాబీ పార్టీ ముఖ్య వ్యక్తుల కోసం తప్ప సామాన్య కార్మికుల కోసం నిలిచిన సందర్భాలు అరుదైనవే అని చెప్పుకుంటున్నారు కార్మికులు. కారుణ్య నియామకాల ద్వారా వచ్చిన యువ కార్మికుల సమస్యల పై ప్రశ్నించాల్సిన కొప్పుల సహా ఇతర కోల్ బెల్ట్ మాజీ ఎమ్మెల్యలు మౌనం వహిస్తూ తమ అనుచరులు మాజీ మావోయిస్టుల కోసం ఇటీవల సింగరేణి సి అండ్ ఎండీని బృందంగా కలవడం విశేషం. కార్మికుల అభివృద్ధే సంఘం అభివృద్ధి అని బొగ్గు గని కార్మిక సంఘంలో పని చేస్తున్న వ్యక్తులకు వారి స్వాతంత్ర ఆలోచనలకు ఆశయాలకు అవకాశం లేకుండా



రాకుండా మాజీ మంత్రి కెటిఆర్ వ్యవహరించడం కార్మిక సంఘం పై ఆధిపత్యం చేయడం గులాబీ పార్టీకి మరింత నష్టం కలిగిస్తుందని అంటున్నారు గని కార్మికులు. సంఘంలో ఉన్న కొందరూ వ్యక్తులు తమ కుటుంబ సభ్యులను మరో పార్టీలో లేదా ఇతర యూనియన్ లలో చేర్చి పబ్బం గడుపుతుండటం కోల్ బెల్ట్ వ్యాప్తంగా కనిపిస్తుందని తద్వారా గని కార్మికులు తీవ్ర ఇబ్బందులు పని వత్తిడికి గురికావడం జరుగుతుందని అలాంటి నాయకుల కింద యూనియన్ లో పనిచేస్తూ ఉండటం కన్నా మరో యూనియన్ లో చేరడం మిన్న అనే ఆలోచనలో ఉన్న కార్మికులు లేకపోలేదు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శుక్రవారం
22.08.2025
03

## దామెరలో వైభవంగా బోనాల ఉత్సవాలు

**నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 21,**

మండలంలోని దామెర లో గురువారం ఘనంగా ముత్యాలమ్మ, పెద్దమ్మ అమ్మవార్ల బోనాలు అంగరంగ వైభవంగా ఉత్సవాలు డీజే,డప్పు సప్పుల్లతో చిన్నారుల ఆట పాటలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం, గుగ్గిళ్ళు, పాయసం, కోళ్లు మేకలు సమర్పించారు. భక్తులు ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో ,భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, తమ కోరికలు నెరవేర్చాలని ప్రార్థించి, అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉత్సావాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దామెర యాదగిరి ఉగ్గపల్లి సత్తయ్య స్వామి గిరి, బచ్చనబోయిన ఎల్లయ్య లింగయ్య యాదయ్య లక్ష్మణ్, కడారి సైదయ్య వెంకటయ్య,మండల కొండయ్య పెద్దులు యాదవ్ దామెర నరసింహ గణేష్ యాదయ్య వెంకన్న చంటి నరేష్ రాజాశేఖర్ ఇలెందర్, పోలే నర్సింహ పూదరి నర్సింహ దనంజన్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదాల నివారణకు స్పీడ్ బేకర్ల ఏర్పాటు
## సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనాడు జంక్షన్, చర్చి కాంపౌండ్ పూల సెంటర్ నల్లాల బావి , వాణిజ్య భవన్, కుడ కుడ అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రమాదాల నియంత్రణ కొరకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు రోడ్డుప్రమాదాల బారిన పడకుండా పాఠశాలలు, ముఖ్యమైన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు.




## పేరులోనే లివరంలిసౌకర్యాలు శూన్యం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



“పేరు గొప్ప – ఊరు దిబ్బ” అనే సామెత మన చోడవరం సరిగ్గా సరిపోతుంది చోడవరం పట్టణం చోడవరం టౌన్ అని చెప్పుకోవడానికి చాలా పెద్దగా కనిపిస్తుంది కానీ ఇక్కడ కనీసం సాధారణ ప్రభుత్వ సేవలు కూడా దొరకవు చూడ్డానికి ప్రభుత్వ భవనాలు పెద్దగా కనిపించిన అక్కడ చిన్నపాటి సేవలు కూడా ప్రజలకు దొరకవు. చోడవరం పోస్టల్ ఆఫీస్ చూడటానికి చాలా పెద్ద బిల్డింగ్ కనిపిస్తుంది కనీసం 10 రూపాయలు ఐపివో దొరకదు దానికోసం అనకాపల్లి హెడ్ ఆఫీస్ కి రిఫర్ చేస్తున్నారు పది రూపాయలు ఐపీఓ కోసం వంద రూపాయల చార్జీలు పెట్టుకొని వెళ్ళాలి ఇది మన కర్మ. ఈ విషయంపై పట్టించుకునే నాథుడే లేడు ఇంకా అధికారులు చెప్పనవసరం లేదు వాళ్ళ నిర్లక్ష్యానికి పరాకాష్ట. మన చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి సంగతి చెప్పనవసరం లేదు లక్షలు పెట్టి పోస్టుమార్టం చేయడం కోసం పెద్ద బిల్డిగ్ కట్టి సెంట్రల్ ఏసి కూడా పెట్టించారు కానీ అక్కడ పోస్టుమార్టంలు చేయనే చేయరు ఆ బిల్డింగు ఉపయోగించరు కర్మ కాలి ఎవరికైనా యాక్సిడెంట్ అయినా, ఆత్మహత్యలు చేసుకున్నా, వాళ్ల పోస్టుమార్టం కోసం అనకాపల్లి రిఫర్ చేస్తున్నారు ఇక్కడ చేయరు ఎందుకో మరి అధికారులకే తెలియాలి ప్రజాప్రతినిధులకే తెలియాలి . ఇలా చెప్పుకుంటూ పోతే నుయ్య లని తలపిస్తున్న గోతులు రోడ్లు , దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలు, డెంగ్యూ మలేరియాళ్లు తీసుకొస్తున్న పారిశుద్ధం, మురుగు కాలువల్లో గుండా కొళాయిలు మురుగు నీరు, కాదు కాదు అదే మనకు తాగునీరు, ఒక్క కొళాయి కి కూడా క్యాప్ లు ఉండవు నీరు వృధాగా పోవడమే. ఇక చెప్పుకుంటూ పోతే ఇలాంటి మన చోడవరం అందాలకి అద్భుతాలకి కొదవలేదు.

## రైతుకు యూరి’యాతన’

నల్ల బజారుకు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

అధిక ధరలతో అన్నదాత బతుకులతోఆటలు

తక్షణమే జిల్లాఆధికారులు చర్యలు తీసుకోవాలి

ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**




ఎరువులు విత్తనాలు కల్తీ తో పాటు నల్ల బజారుకు తరలిస్తూ, కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ, అధిక ధరలకు విక్రయిస్తూ అన్నదాత బతుకులతో ఆటలాడుతున్నారని ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు బుధవారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే ప్రైవేటు వ్యాపారుల చర్యలతో అన్నదాతలను యూరి’యాతన’ వెంటాడుతోందని తెలిపారు. ఎరువులు విత్తనాలు వ్యాపారులను నియంత్రణ చేసే వ్యవసాయ అధికార యంత్రాంగం, ... వ్యాపారులు ఇచ్చే లంచాలతో మొద్దు నిద్ర నటిస్తుండడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు యూరియా కోసం ప్రైవేటు దుకాణాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ప్రతీ ఏడాది వ్యవసాయ గణాంకాల ప్రకారం ఏ పంట ఏ మేర సాగవుతుందో, వాటికి కావలసిన వ్యవసాయాధికారిక ఎరువుల లెక్కలు ఏమవుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ప్రతి ఏడాది ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణాలు పెరుగుతున్నాయే తప్ప రైతాంగానికి కావలసిన సమయంలో, వ్యవసాయాధికారుల సహకారంతో వ్యాపారుల ఇష్టారాజ్యంగా అధిక ధరలకు అమ్ముతూ యదేచ్ఛగా అన్నదాతలను అప్పుల పాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఏడాదికేడాది పెట్టుబడి ఖర్చులు మితిమీరి పెరుగుతుండడంతో వ్యవసాయదారులు కూలీలుగా మారుతున్నారని తెలిపారు. ప్రభుత్వము, పాలకులు వ్యవసాయాధికారులు ఇదే విధానం కొనసాగిస్తే కొద్ది రోజుల్లో వ్యవసాయం కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అధిక ధరలకు నల్ల బజారులో అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్సులు రద్దు చేస్తే తప్ప అన్నదాత కన్నీళ్లు ఆగవని కార్మిక, కర్షక నేత రెడ్డిపల్లి స్పష్టం చేశారు.

# నాకు నా రాజీవ్ ని తిరిగి ఇవ్వండి

**నీలగిరి వార్త ప్రతినిధి టి రాజగోపాల్**



> నేను తిరిగి వెళ్లిపోతాను..
> సోనియా
>
> అలా తిరిగి ఇవ్వకపోతే నన్ను కూడా తాను కలిసిన ఈ మట్టిలోనే కలిసి ఇక్కడే చనిపోనివ్వండి

ఎం జరిగిందో మీకు తెలియదు, నేను ఎలా కలిసానో కూడా తెలియదు. ఆ చిరునవ్వు, ఎత్తు, ఎదుటి వారిని ఇట్టే ఆకర్షించే ఆ కళ్ళు, ఆ తేజస్సు. నేను మొదటి సారి తనని చూసినప్పుడు ఎంత సేపు చూసానో నాకే తెలియదు. నాతోటి మిత్రుణ్ణి అడిగాను ఇంత అందంగా వున్నాడు ఎవరు ఈయన అని, అతడు భారతీయుడు, పండిట్ నెహ్రూ గారి కుటుంబం అని సమాధానం చెప్పాడు. నేను అలానే చూస్తూ ఉండిపోయాను.

మరుసటి రోజు నేను భోజనానికి వెళ్ళినప్పుడు , ఆయన కూడా అక్కడ ఉన్నాడు. ఆ రోజులు ఎంత సంతోషంగా వుండెనో, అదొక స్వర్గం. మేము నదుల వెంట తిరుగుతూ, కారులో డ్రైవ్ చేసుకుంటూ, చేతులలో చేతులతో వీధుల్లో నడుస్తూ, సినిమాలు చూసాము. మేము ఒకరికొకరం అసలు ప్రేమను వ్యక్తపరిచినట్టు నాకు గుర్తు లేదు అయినా అవసరం లేదు, ప్రతిదీ సహజమైనది, మేము ఒకరికోసం ఒకరు పుట్టారనుకున్నాం అప్పుడే మేము కలిసి జీవించాల్సిన సమయం వచ్చింది అని నిర్ణయించుకొన్నాం. ఇందిరాగాంధీ గారు ప్రధాని అయ్యారు. ఇంగ్లాండ్ వచ్చినప్పుడు రాజీవ్ ఇందిరాగాంధీ గారితో కొంచెం భయస్తులుగానే ఉన్నారు. మేము వివాహ చేసుకోవాలంకుంటున్నాం అని దానికి మీ అనుమతి కావాలని ఆడిగాం దానికి ఇందిరా గారు మమ్మల్ని భారతదేశానికి రావాలని కోరారు. భారతదేశం, నేను ప్రపంచంలోని ఏ మూలలోనైనా రాజీవ్ తో కలిసి ఉండవచ్చు అనే ధైర్యం నాకుండేది. ఇందిరా జి పెళ్లిలో నెహ్రూ జీ బహుకరించిన గులాబీ చీర నాకిచ్చారు అది నేను ధరించాను. నేను, రాజీవ్ ఒక్కటయ్యము, నాకల నిజమైన వేళ , ఎన్నో ఆశలతో నేను, రాజీవ్ ఇద్దరం కలిసి కొత్త జీవితం ఆరంభించి, నేను ఇక్కడే ఉండిపోయాను. రోజులు ఎలా గడిచాయో అసలు గుర్తులేదు. రాజీవ్ సోదరుడు విమాన ప్రమాదంలో మరణించారు. ఇందిరా జి కి మద్దతు అవసరం. రాజీవ్ రాజకీయాల్లోకి రావడం ప్రారంభించాడు. నాకు నచ్చలేదు, శాయశక్తులా అపగలగిన ప్రతి ప్రయత్నం చేసిన, కానీ మీరు భారతీయులు తల్లి ముందు భార్య మాటను ఎక్కడ వింటారు. అతను రాజకీయాల్లోకి వెళ్ళాడు, అతను వెళ్ళినాక నాకు సమయం కేటాయించడమే తగ్గింది. అయిన దేశం కోసం కష్టపడుతున్నాడు, పేద ప్రజల అవసరాలు తీరుస్తాడు అనుకోని సర్దుకున్న. అంత బాగుంది అనుకునే సమయంలో ఒక రోజు ఇందిరాజీ బయటకు వచ్చినప్పుడు కాల్పుల శబ్దం వినిపిచ్చింది. బయటకువచ్చి చూస్తే రక్తపు మడుగులో ఇందిరాజి, ఆసుపత్రికి తీసుకెల్లేలోపల నా చేతులు రక్తపు ముద్దలో తడిసిపోయింది, చివరకు నాచేతిలోనే ప్రాణాలు విడిచారు. మీరు ఎప్పుడైన చావుని ఇంత దగ్గరగా చూసారా? రాజీవ్ పూర్తిగా దేశానికి చెందినవాడు. నేను కూడా తనతో ప్రతి అడుగులో ఉన్నాను. తర్వాత మా ఆయనను అలానే పొట్టనబెట్టుకున్నారు. ఒక రోజు, అతని ముక్కలైన శరీరం కూడా ఇంటికీ తిరిగి వచ్చింది. ముఖం బట్టతో కప్పబడి ఉంది. నవ్వుతున్న, గులాబీ ముఖం లోథాకు తిరిగి వచ్చింది. ఈ రోజు, నా ఇంట్లో ఒకరు కాదు ఇద్దరు కుటుంబ సభ్యులను కోల్పోయాను. ఈ దేశం నాది, నా దేశంతో మాత్రమే ఈ ప్రేమను పంచుకోనివ్వండి. నేను అతని చివరిసారిగా చూసిన ముఖాన్ని మరచిపోవాలనుకుంటున్నాను. మొదట చూసిన ఆ రెస్టారెంట్, ఆ సాయంత్రం, ఆ చిరునవ్వు ఉంది చూడండి అది మాత్రమె గుర్తుంచుకోవాలనుకుంటున్నాను. నేను ఈ దేశంలో రాజీవ్తో ఎక్కువ సమయం గడిపాను, రాజీవ్ లేకుండా ఇంకా ఎక్కువ సమయం గడిపాను. ఒక గురుతర బాధ్యతను పోషించాను. అధికారం ఉన్నంతవరకు, అది అతని వారసత్వాన్ని బద్దలు కొట్టకుండా నిరోధించాను. అది ఈ దేశ శ్రేయస్సు యొక్క అత్యంత అద్భుతమైన క్షణాలను ఇచ్చింది. ఇల్లు మరియు కుటుంబాన్ని నిర్వహించాను. పరిపూర్ణమైన జీవితాన్ని గడిపాను. నేను నా పని చేశాను. రాజీవ్కు ఇవ్వని వాగ్దానాలను కూడా పరిష్కరించాను. ప్రభుత్వాలు వచ్చి వెళ్తాయి. ఇప్పుడు ఈ పరాజయాలు నాకు తేడా కలిగిస్తాయని మీరు అనుకుంటున్నారా? మీ దుర్వినియోగం, విదేశీయుల బహుమతి, బార్ బాలా, జెర్సీ ఆవు, వితంతువు, స్మగ్లర్, డిటెక్టివ్ %అనేమాటలు, ఒక టీవీ ఛానెల్ నాపట్ల తప్పుగా ప్రవర్తించడం, ట్విట్టర్ మరియు ఫేస్బుక్లో అనియంత్రిత పోకడలతో తిట్లు..అవి నన్ను బాధపెడు తున్నాయా? లేదు, అవంటున్నవారిమీద ఖచ్చితంగా నాకు జాలి వేస్తుంది. గుర్తుంచుకోండి, ప్రేమించబడిన వారి శవాన్ని చూడటం ఎంత బాధగా ఉంటుందో. చాలా బాధ పడ్డాను తరువాత మనస్సు రాయి అయ్యింది. అయితే మీరు నన్ను నన్ను ఇంకా ద్వేషిస్తున్నారు. నేను ఈ రోజే తిరిగి వెళ్ళిపోతాను కానీ నా రాజీవ్ ని తిరిగి ఇవ్వండి. మీరు తిరిగి ఇవ్వకపోతే, శాంతియుతంగా, నన్ను రాజీవ్ చుట్టూ, ఈ మట్టిలో ఇక్కడే కలిసి పోనివ్వండి. సోనియా గాంధీ లేఖ నుండి సారాంశం.

# ప్రభుత్వ స్థలంలో ఇటుకుల బట్టి!

దర్జాగా వ్యాపారం?!

అయినా స్పందించని యంత్రాంగం!??

సర్వే నెంబర్ 328/2 లో ఇటుకుల బట్టి ఏర్పాటుచేసిన అక్రమార్కులు!??

ముడుపులతో ముడుచుకుపోతున్న రెవెన్యూ సిబ్బంది???

**బుచ్చయ్య పేట: నీలగిరి వార్త ఉత్తరాంధ్ర బ్యూరో**



పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకొని పక్కనే విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇటుకల బట్టి ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పేదలకు సాగు చేసుకుని జీవించాలని ప్రభుత్వం డిఫారం పట్టా భూములను ఇస్తుంది, వాస్తవంగా పట్టా పొందిన వ్యక్తి సాగు చేసుకుని జీవించాలి తప్ప క్రయవిక్రయాలు జరపరాదు, అదే కాకుండా వాణిజ్యపరంగా ఉపయోగించరాదని నిర్దిష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో లీజు పేరుతో తీసుకొని వాణిజ్యానికి ఉపయోగిస్తూ కోట్లు గడిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 328/2 లో గల కేబి రోడ్డు పక్కనే సుమారుగా 20 ఎకరాలు గడ్డ పోరంబోకు భూమి కలదు. రోడ్డు పక్కనే అవడం వల్ల ఇక్కడ ఎకరం సుమారు కోటి రూపాయలకు పైనే పలుకుతోంది. ఈ 20 ఎకరాలలో సుమారుగా 4 ఎకరాలు గత 2 సంవత్సరాలుగా గెడ్డ పోరంబోకు భూమిని కొందరు వ్యాపారులు ఆక్రమించుకొని ఈ ప్రభుత్వం భూమి లో ఇటుకలు బట్టి నడిపిస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న చెరువుల నుంచి మట్టిని జెసిబి లతో తీసి ట్రాక్టర్ల సాయంతో సేకరించి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రాత్రిపూట ఈ మట్టిని పోగుచేసి ఇటుకుల బట్టిని నడిపిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. ఈ సమస్యపై పలుమార్లు రెవెన్యూ అధికారులు దృష్టిలో పెట్టిన, ఫిర్యాదులు వచ్చిన వెంటనే రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన అక్కడ వాలిపోయి ప్రభుత్వ బోర్డులు పెడుతు హడావిడి చేస్తున్నారనీ, మరలా రెండు, మూడు రోజుల తర్వాత యధావిధిగా ఎక్కడ పనులు అక్కడ జరిగి పోతున్నాయనే ఆరోపణలు అధికంగా విని పిస్తున్నాయి. ఈ ప్రాంతానికి కలెక్టర్ వచ్చినప్పుడు ముందుగా బట్టి వారికి సమాచారం రెవెన్యూ వారే తెలియ జేస్తున్నారని, పలువురు అభిప్రాయాలు వ్యక్త పరు స్తున్నారు. ప్రతినెల రెవెన్యూ కార్యాలయానికి, రెవెన్యూ సిబ్బందికి ముడుపులు అధికంగానే అందుతున్నాయని గుసగుసలు లేకపోలేదు. ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంటే ఏమొస్తుంది బట్టి నిర్వహిస్తే నెల నెల ముడుపులు వస్తున్నాయని రెవెన్యూ సిబ్బంది భావిస్తూ బట్టి పై చర్యలు తీసుకోవడం లేదనే ఆ రూపంలో లేకపోలేదు. ఇంత జరుగుతున్నా అధికారులు శాశ్వత ప్రభుత్వ బోర్డులు ఎందుకు పెట్టడం లేదనిధి అంతుచిక్కని పెద్ద ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బట్టి పై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## అంగన్వాడీల వర్కర్స్ హెల్పర్స్ సమస్యల పరిష్కరించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం బస్టాండ్ సెంటర్లో నల్ల చీరలు ధరించి మానహారంగా బ్లాక్ డే నిర్వహించారు ఈ సందర్భంగా కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్. పుష్ప మాట్లాడుతూ 2014 నుండి కేంద్ర ప్రభుత్వం2019 నుండి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని 42 రోజుల చారిత్రక సమ్మె సందర్భంగా వేతనాలు పెంచుతామని యూనిట్స్ ఇచ్చిన తము అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తామని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పినటువంటి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తయినప్పటికీ వేతనాలు పెంచకపోవడం సంక్షేమ పథకాల అమలు చేయకపోవడం అన్యాయమన్నారు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనం కారణంగా అంగన్వాడీలు లబ్ధిదారులు తీవలు ఇబ్బందులు పడుతున్నారని సిగ్నల్ లేకపోవడం సర్వర్లు పనిచేయకపోవడంతో లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందించలేకపోతున్నామని తక్షణం రాష్ట్రప్రభుత్వం ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్. బ్రహ్మమ్మ వి.వసంత సిహెచ్ భవాని నాయకత్వం వహించారు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు

నీలగిరివార్త
సంపాదకీయం

# బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ధి పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్దు చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకు పోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు.140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను ఆనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది.

# తన కలాన్ని ఖడ్గం గా చేసి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు షోయబుల్లాఖాన్

## - నేడు ఆయన వర్ధంతి




షోయబుల్లాఖాన్ తెలంగాణా సాయుధ పోరాట యోధుడు. బాహ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడు, నిర్భయ జర్నలిస్ట్, మత దురహం కారానికి వ్యతిరేకి. షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించారు. తండ్రి హబీబుల్లాఖాన్. నిజాం ప్రభుత్వంలో రైల్వేలో పనిచేశారు. తల్లి లాయ హున్నీసా బేగం. షోయబుల్లాఖాన్ వీరికి ఏకైక సంతానం. వీరి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ భార్య ఆజ్మలున్నిసా బేగం. వీరికి ఇద్దరు కుమార్తెలు. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి బిఎ, జర్నలిజం డిగ్రీ చేశాడు. బొంబాయిలో ఇంటర్మీ డియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా పాసయ్యాడు. తన కుమారునిలో మహాత్ముని పోలికలున్నాయని షోయ బుల్లా తండ్రి మురిసిపోయేవాడు. ఈ కారణం చేతనే షోయబ్ ను ఆయన 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచు కునే వాడు. గాంధీలాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడం లో నిబద్ధతను, మొండితనాన్ని ప్రదర్శించాడు. ప్రోగ్రెసివ్ మూవ్మెంట్ లో పాల్గొన్నాడు, విశాల భావాలు కలవాడు. షోయెబుల్లా ఖాన్ విద్యాభ్యాసం పూర్తిచేసుకున్నాకా జీవితా న్నంతా పత్రికావృత్తిలో గడిపారు. షోయబుల్లా రచనా జీవితం తేజ్ పత్రికలో ప్రారంభమైంది. నిజాం నిరంకుశత్వాన్ని వ్యతిరేకిస్తూ, ఖాసిం రజ్వీ దురాగతాల్ని ఖండిస్తూ విశ్లేష ణాత్మక కథనాలు రచించారు. అటు వంటి రచనల్ని ప్రచురిస్తున్న కారణంగా నిజాం ప్రభుత్వం తేజ్ పత్రికను నిషేధించింది. ఆ సమయం లోనే ప్రసిద్ధ కాంగ్రెస్ నాయకుడు ముందు ముల నరసింగరావు సంపాద కత్వంలో వెలువడుతున్న రయ్యత్ పత్రిక లో ఉప సంపాదకునిగా బాధ్యతలు చేపట్టారు. రయ్యత్ పత్రిక కూడా నిజాం నిరంకు శత్వాన్ని విధానపరంగా విభేదించింది. అప్పటికే ముమ్మరంగా తెలంగాణా సాయుధ పోరాటం జరుగుతోంది. ఆ సందర్భంలో రయ్యత్ పత్రికలో నిజాం ప్రభుత్వం అమలు చేస్తున్న దమనకాండ, ప్రజా ఉద్యమాన్ని అణచివేసేందుకు రజ్వీని ఉసిగొలు పుతున్న పద్ధతులను వ్యతిరేకిస్తూ రచనలు చేశారు. ఆ పత్రికను కూడా నిజాం ప్రభుత్వం నిషేధిం చింది. రయ్యత్ నిషేధానికి గురయ్యాకా షోయబుల్లా ఖాన్ స్వంత నిర్వహణలో ఇమ్రోజ్ అనే దినపత్రికను స్థాపించారు. ఆ పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు షోయబుల్లా స్వీకరించారు. రాజ కీయ స్థితిగతులు అప్పటికే వేడె క్కాయి. పాకిస్తాన్‌కు కోట్లాది రూపా యలు ధనసహాయం చేయడం వంటి చర్యలు నిజాం, రాజ్యంలోని ప్రజలతో దాదాపుగా యుద్ధం చేస్తూ ఖాసింరజ్వీ పరిస్థితుల్ని మార్చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రాజ్యానికి చెందిన ఏడుగురు ముస్లిం పెద్దలు ఒక పత్రాన్ని తయారు చేశారు. నిజాం రాజుకీ, ఆయన ప్రజలకీ హైదరాబాద్ రాజ్యాన్ని భారత యూనియన్ లో రాజ్యాన్ని విలీనం చేయ డమే సరైన నిర్ణయమని ఆ పత్రం సారాంశం. ఈ పత్రాన్ని ఇమ్రోజ్ పత్రికలో యధాతథంగా షోయబుల్లా ఖాన్ ప్రచురించారు. ఈ ప్రకట నాంశాన్ని భారత ప్రభుత్వం ఐక్యరాజ్య సమితిలో ఉపయోగించు కుంటుందేమోనని నిజాం భయపడ్డాడు. ఈ పరిణామాలే చివరకు ఆయన దారుణ హత్యకు కారణమయ్యాయి. ఇమ్రోజ్ పత్రిక ద్వారా నిరంకుశ నిజాం పాలనను వ్యతిరేకంగా రాసినందుకు, నిజాం వ్యతిరేక ప్రజాపోరాటాలను బలపర్చినందుకు మత దురహంకారులు 1948, ఆగష్టు 22 న రజాకార్లు పత్రికా కార్యాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో అతిక్రూరంగా కాల్చిచంపారు.

# ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా అందుతున్నవే జానపద సాహిత్యం,కళలు

## - నేడు ప్రపంచ జానపద దినోత్సవం



ప్రపంచంలోని ఏ భాషా సారస్వతానికైనా అందులోని జానపద సాహిత్యమే మూలము.జానపద విజ్ఞానంలో కళలు ప్రధానమైన భాగం. సంగీతం, నృత్యం, అభినయం ఉండే ప్రదర్శన కళలన్నీ ఈ విభాగంలో చేరతాయి. జానపద సాహిత్యం, కళలు ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా అందుతాయి. గ్రామీణులు, గిరిజనులు కాయకష్టంలో ఉల్లాసం పొందడానికి, విజ్ఞానం వినోదానికి ఆవిర్భవించిన సహజ కళలివి.

ఒక సమూహంగా జీవించే వారి ఆటపాటలే జానపదం. ఈ ఫోక్ అనే పదాన్ని 1846 ఆగస్టు 22న విలియం జాన్ థామ్స్ అనే భాషాశాస్త్ర వేత్త తొలిసారి ఉపయోగించాడు. ఆయన స్ఫూర్తి తోనే ప్రపంచ జానపద దినోత్స వాన్ని ప్రతీ ఆగస్టు 22న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకుంటున్నాము.

జానపద కథలు, సామెతలు, పొడుపు కథలు, పాటలు మొదలైన వాటిలో వ్యక్తీకరించిన ప్రజల లిఖిత సాహిత్యం, ఒక నిర్దిష్ట ప్రదేశం, సమూహం, కార్యా చరణ మొదలైన వాటికి సంబంధించిన కథలు, ఇతిహాసాలు తెలిపేదే జానపదం.

18వ శతాబ్దంలో మదరాస్ సర్వేయర్ జనరల్‌గా నియమితులైన కల్నల్ కాలిన్ మెర్గంజీ, కావలి వెంకట బొర్రయ్య సహకారంతో గ్రామ వివరాల సేకరణలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదే శ్‌లో జానపదుల జీవన విధానంపై అనేక అంశాలను వెలుగులోకి తీసుకొచ్చాడు. కాగా 19వ శతాబ్దంలో తెలుగువారి శిష్ట సాహి త్యాన్ని, కళారూపాలను వెలుగు లోకి తెచ్చిన వ్యక్తి సీపీ బ్రౌన్. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలోని జానపద కళలను ప్రోత్సహించడానికి 2015 నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ జానపద ఉత్సవాలను నిర్వహి స్తోంది. ఈ ఉత్సవాలకు జానపద జాతర అని పేరు పెట్టింది. జానపదం అనేది ఒక సంస్కృతి లేదా సమాజం సాంప్రదాయ నమ్మకాలు, కథలు, ఆచారాలు, ఆచారాలను వచ్చే తరాలకు తెలుపుతాయి, తద్వారా ఇవి ఒక తరం నుండి మరొక తరానికి తెలియచేయ డానికి మార్గదర్శక అవుతుంది.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్లో కొత్త ధోరణులు ఉద్భవించాయి అందులో జానపద కళల పై ఆసక్తి గ్రామీణ సమాజాలకు మాత్రమే పరిమితం కాలేదు, నగరాలు కూడా వారి ప్రత్యేక మైన కళలు, ఆచారాలు, విలువలు వారికి గుర్తింపు వచ్చింది. మార్క్సిస్టు సాంప్రదాయం వారు జానపద కథలను కేవలం శ్రామిక వర్గాలకు చెందినదిగా భావించినప్పటికీ, ఇతర వర్గాలలో ఈ భావన వర్గ, విద్యా స్థాయి పరిమి తులను కోల్పోయింది. మూలాల అన్వేషణ నుండి వర్తమాన అర్థం, పనితీరు పరిశోధన వరకు గతం నుండి వర్తమానానికి ప్రాధాన్యత మారింది. 20 వ శతాబ్దం మధ్యలో జానపద అధ్యయనాలలో కూడా పట్టణ ఇతిహాసం భావన కనిపించింది. ఈ సమయం లో అసాధారణ లేదా హాస్య సంఘటన గురించిన కథలద్వారా, నగరాలద్వారా, పురాణాలు, మీడియా ద్వారా, ముఖ్యంగా మాస్ మీడియా ద్వారా బహుళ ప్రజాదరణను పొం దాయి. జానపద కథలు వివిధ కోణాల నుండి అర్థం చేసుకోవడానికి జ్ఞానాన్ని ఇస్తాయి. మన సమస్యలు, విజయాలు ప్రతి సంస్కృతి లో, చరిత్రలోని వివిధ కాలాలలో జరుగు తాయని జానపద కథలు తెలుపుతున్నందున, చిన్న పిల్లలను ఈ కథలు ఆకర్షిస్తాయి. పిల్లలు ఇతర సాంస్కృతిక సంప్రదాయాలను అధ్యయనం చేయడానికి, సానుకూల వ్యక్తిత్వ లక్షణాలను చేయటం, తదను గుణంగా నిర్ణయం తీసుకోవడం వంటివి జరుగుతాయి. బలమైన పఠన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి జానపద కథలు ఉపయోగపడతాయి. జానపద కథలు మౌఖిక సంప్రదా యంలో ఉన్నందుకు, అవి వినడానికి పిల్లలు ఇష్ట పడతారు, అవి గుర్తుంచు కోవడం కూడా సులభం.

# ఉద్యోగస్తులకు పి ఆర్ సి అమలు చేయాలి

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలి.**

**వైసిపి రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి.సయ్యద్ గౌస్ మోహిద్దీన్. డిమాండ్**

మార్కాపురం నీలగిరి వార్త ప్రతినిధి

: ఆగస్టు 21



మార్కాపురం..ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వానికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం నాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ ఉద్యోగుల పి ఆర్ సి తో పాటు వివిధ అంశాలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఇప్పుడు వాటిని విస్మరిస్తోందని అన్నారు.. టిడిపి కంటే వైసీపీ పాలనే మంచిదని అభిప్రాయానికి ఇప్పుడు ఉద్యోగులు కూడా వస్తున్నారని ఆయన పేర్కొన్నారు..వైసిపి అధికారంలో ఉన్న సమయంలో రెండేళ్లు కరోనా కారణంగా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రాన ఉన్నా కుడా ఉద్యోగస్తులకు కొంత ఐఆర్ ఇచ్చారని గుర్తు చేశారు..వైసీపీ ప్రభుత్వం మళ్లీ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.. కూటమి సర్కార్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని ఆయన విజ్ఞప్తి చేశారు..కూటమి ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను విస్మరిస్తే,వారి కీ వైసీపీ అండగా నిలబడి పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మౌన ఋషి



పేరుకు పెద్ద కాలనీ
నీరు కూడా దొరకని ఎడారి
అందరూ దైవదూతలే
ఎంగిలి కూడు దైనాలే
చెత్త బండ్లు వచ్చాక
ఇస్తరాకుపై ఆశే లేదు
ఏ తల్లి యైన కనికరించదా
ఒక ముద్ద ప్రసాదించదా
నోరు చాచి చూస్తోంది
మూగ జీవి బాలింతరాలు
మౌన ఋషి వలె
ప్రతి ఇంటి ముందు
దీనంగా చూస్తోంది
పట్టెడు అన్నం కోసం
తల్లి మనసు రోదిస్తోంది
కూనలకు పాలు లేక పాయె
ఆకలి ఐతే వేస్తోంది
సంతానం అష్టావతరాలు
గేటేమో తీయారయే
తలుపేమో తెరువరాయే
కాపలా కు మాత్రం
మేమె దత్త పుత్రులం
యాచించ నోరు లేదు
దాచుకొందుకు జోలె లేదు



**- నూతి సత్యానంద్**
**హైదరబాద్**

# సమస్యలను పరిష్కరిస్తామన్న కలెక్టర్

**దమ్మాయిగూడ నీలగిరి వార్త ఆగస్టు 21**



దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి స్థానికులకు తెలిపారు. గురువారం కీసర మండలంలోని దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను జిల్లా కలెక్టరు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ 41 బ్లాకులలో ఉన్న సమస్యలలో కొన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని తప్పకుండా మీ సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని కలెక్టరు తెలిపారు. ఎలక్ట్రిసిటి ఫ్లక్యూవేషన్, ట్రాన్స్ ఫార్మర్లలకు కంచెతో భద్రత, కొన్ని ట్రాన్స్ఫర్మర్లను వేరే చోటికి మార్చడం వంటి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని కలెక్టరు తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ కొరకు సెల్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని సూచించారు. వర్షం నీరు పోవడానికి పైప్ లైన్ల మరమ్మత్తులు, ఇళ్లలో గోడలు బీటలు వారి నీరు కారడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని, అదే విధంగా లిఫ్ట్ మరమ్మత్తులు చేయించడమే కాకుండా సెల్లార్ లోని నీటి వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఆడుకోవడానికి పార్కు, ఆట వస్తులు సమకూర్చడమే కాకుండా పార్కు ప్రక్కనే ఉన్న సంపుకు ప్రహారీ ఏర్పాటు చేస్తామన్నారు. 9వ అంతస్తు పైన నీరు కారకుండా పైన మొత్తం చిప్పింగ్ వర్క్ చేయిస్తామని, స్కూలు, బస్తీ దవఖానా, అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామన్నారు. స్ట్రీట్ లైట్లు, బస్సు సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటి వారు ప్రతిరోజు వచ్చి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా మీ పరిసరాలను మీరు శుభ్రంగా ఉంచుకుంటే పాములు, తేళ్లురావని స్థానికులకు సూచించారు. ప్రతి ఇంటిలోనికి నీరు వస్తుందని, డ్రెనేజీ వాటర్ పైకి వస్తున్నాయని స్థానికులు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ధార్మికత, ఆధ్యాత్మిక పెంపొందేలా మీరు కోరిన చోట మందిరం, మసీదు, చర్చి నిర్మించి ఇస్తామని కలెక్టరు సూచించారు. అంతే కాకుండా మీరురెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు నిర్వహించి మీలో కొంత మందిని ఎన్నుకొని వారిద్వారా ప్రస్తుత సమస్యలు కాకుండా భవిష్యత్తులో ఎదురయే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇవే కాకుండా స్థానికులు కోరిన స్మశాన వాటిక, సెల్ టవర్, ఉపాధి వంటి సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టరు వివరించారు. కలెక్టర్ అన్ని బ్లాకులు కలియ తిరిగి సమస్యలను పరిశీలించి స్పందించినందుకు స్థానికులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా హౌజింగ్ అధికారి రమణ మూర్తి, కీసర ఎంఆర్ఒ అశోక్, దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

**- చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**




వినాయక ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి, తాండూరు ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ నర్సిములు ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లను వేరువేరుగా కలిసి ఆహ్వానిన్వంచారు. ఈ సందర్బంగా చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ అన్ని పండుగల మాదిరిగా వినాయక ఉత్సవాలు వైభవంగా జరుపుకోవాలని సూచించారు. అందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య ఘటనా స్థలాన్ని పరిశీలిన జిల్లా ఎస్పీ

**- ఇలాంటి హత్యలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం**

**- ఆధారాల కోసం క్లూస్ టీం అన్వేషణ - వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**నీలగిరి వార్త ఆగస్టు 21 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్:**




వనపర్తి జిల్లా పాన్ గల్ మండలం కేంద్రంలో బుధవారం రాత్రి హత్య జరిగిన ఘటన స్థలాన్ని గురువారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించి హత్య జరిగిన ఘటనపై ఆరా తీసి సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.అన్ని కోణాలలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అదే విధంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి.... దర్యాప్తు మరింత వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇంటి సమీపంలోని సీసీ కెమెరాలను, చుట్టుపక్కల పరిస్థితులను ఆయన సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధారాల ఆధారంగా కేసును త్వరితగతిన చేదిస్తామని తెలిపారు.జరుగుతున్న హత్యల పైన జిల్లా ఎస్పీ ఉక్కుపాదం మోపారు, నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించడం పట్ల ఆ ప్రాంత ప్రజలు అభినందనలు తెలియజేశారు,ఒక జిల్లా ఎస్పీ హత్య జరిగిన వెంటనే పరిశీలిస్తూ నేరస్తులను కటకటాల పాలు చేస్తామని అరెస్టు చేసి శిక్షిస్తామని చెప్పడం పట్ల ప్రజలు జిల్లా ఎస్పీ కృషిని కొనియాడారు,ఇలాంటి హత్యలు ఈ జిల్లా పరిధిలో ఎక్కడ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని గతంలో జరిగిన హత్య కేసులో నిందితులను పట్టుకుంటామని కూడా ఆయన సందర్భంగా వెల్లడించారు,ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ కృష్ణయ్య,స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,పాన్ గల్ ఎస్సై శ్రీనివాసులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ

**- 600 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన బోనాల పండుగ**

**- గ్రామదేవతల పండగలు ప్రజల ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం**

**- వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి**

**నీలగిరి వార్త ఆగస్టు 21 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్:**

వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నిర్వహించిన బోనాల పండగలో వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి పాల్గొని గత 600 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని ఆయన అన్నారు.మొదటగా వడ్డగేరి లోని పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించేందుకు బోనం కుండలతో భారీగా బయలుదేరిన మహిళలతో పాటు ఆయన అమ్మవారి ఆలయానికి చేరుకుని కొబ్బరికాయలతో నైవేద్యం సమర్పించారు.అనంతరం పోచమ్మ గుట్ట ఆలయంలో వెలిసిన అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.పోతురాజులు జోగినిలతో గొర్రె పొట్టేళ్ల రథంపై ఊరేగింపుగా వెళుతున్న అమ్మవారి ఊరేగింపులో పాల్గొని అమ్మవారి పట్టు వస్త్రాలను మోస్తూ ఆలయానికి చేరుకొని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.అమ్మవారి ఆశీస్సులతో ఖిల్లా ఘణపురం మండలం తో పాటు వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# అర్హుల పింఛన్లు తొలగించడం అమానుషం వెంటనే పునరుద్ధరించాలి

**ఎమ్మిగనూరు వైసీపీ ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక**

**నీలాగిరి వార్త ఆగస్టు 21**



ఎమ్మిగనూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక రాష్ట్రంలో జరుగుతున్న పింఛన్ల తొలగింపుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కేవలం పింఛన్లు నిలిపివేయడం కాదు %-% నిరుపేదల కడుపులో అన్నం లాక్కోవడం, వృద్ధులు దివ్యాంగులను రోడ్డుపైకి తోసేయడం" అని మండిపడ్డారు.గత 14 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల పింఛన్లు రద్దు కావడం మానవత్వానికి విరుద్ధమని బుట్టా రేణుక అన్నారు. "పుట్టుకతోనే వైకల్యం కలిగిన వారు, ప్రమాదాల్లో చేతులు,కాళ్లు కోల్పోయిన వారు, శాశ్వతంగా ఎటువంటి పనులు చేయలేనివారు వీరికి ఇచ్చే పింఛన్ ఒక్క రూపాయి కూడా అది వారి జీవనాధారం. అలాంటి పింఛన్లు నిలిపివేయడం అంటే వారిని నేరుగా ఆకలికి, మరణానికి నెట్టడం వంటిదే" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోనే వెయ్యికి పైగా దివ్యాంగుల పింఛన్లు తొలగించబడ్డాయని, ఈ నిర్ణయంతో వందలాది కుటుంబాలు జీవనోపాధి లేక విలవిలలాడుతున్నాయి అని రేణుక వివరించారు. మందులు కొనలేక అనారోగ్యంతో మంచానికే పరిమితమవుతున్నవారు, పిల్లలకు చదువు చదివించలేక మధ్యలోనే ఆపేసిన తల్లిదండ్రులు, పింఛన్ లేక అన్నం దొరకక ఆకలితో మగ్గుతున్న కుటుంబాలు ఇప్పుడు తీవ్రమైన కష్టాల్లో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు భారీగా రోడ్లపైకి వచ్చి ధర్నాలు, నిరసనలు చేపడుతున్నారని బుట్టా రేణుక తెలిపారు. "మేము అర్హులం మాకు పింఛన్లు పునరుద్ధరించండి" అంటూ ప్రతి జిల్లా కేంద్రంలో, మండలంలో, గ్రామ సచి వాలయాల ముందు గళం విప్పుతున్నారని ఆమె వివరించారు. అయినా అధికారులు "పై అధికారుల నుంచి ఆదేశాలు లేవు" అంటూ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం మరింత అవమాన కరమని ఆమె వ్యాఖ్యానించారు.

కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబుప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయం సరిదిద్దాలని బుట్టా రేణుక డిమాండ్ చేశారు. పింఛన్లు పునరుద్ధరించకపోతే వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఆందోళనలు తప్పవని బుట్టా రేణుక గారు స్పష్టం చేశారు.ఇట్లు

- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మిగనూరు.

# పెబ్బేరు మండల కేంద్రంలో ఏబీవీపీ నూతన కార్యవర్గం ఎన్నిక

**నీలగిరి వార్త ఆగస్టు 21 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్:**

వనపర్తి జిల్లా పెబ్బేర్ మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేరు నగర శాఖ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కన్వీనర్ శ్రీ అర్జున్ సాతర్ల ముఖ్య అతిథిగా పాల్గొని,నూతనంగా ఎన్నుకున్న నగర కార్యవర్గాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా శివను పెబ్బేరు నగర కార్యదర్శిగా అధికారికంగా ప్రకటించడం జరిగింది.తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ శివ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జిల్లా శాఖకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ విద్యార్థుల్లో జాతీయత భావనను బలపరిచేలా కృషి చేస్తాను. క్రమశిక్షణ,సేవా దృక్పథంతో విద్యార్థుల సేవలో నిరంతరం పనిచేస్తాను అని అన్నారు.ఈ కార్యవర్గంలో ఇతరులు నగర సంయుక్త కార్యదర్శులు:ఓంకార్, అరుణ,జ్యోతి,విజయంద్ర నగర ఉపాధ్యక్షులు:అఫ్రీద్,లహరి,భావన తదితర విభాగాల్లోనూ నాయకులను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ విద్యార్థి సంక్షేమం కోసం నిరంతరం సేవ చేసే, సమాజ మార్పుకు తోడ్పడే నాయకత్వాన్ని ఏబీవీపీ ఎదుగుతోంది.పెబ్బేరు శాఖ నుంచి వస్తున్న ఈ నూతన నాయకత్వ బృందం విద్యార్థి హక్కుల కోసం పోరాడుతుందనే నమ్మకం ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అనేకమంది కార్యకర్తలు,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.




# ఎట్టకేలకు చోడవరం కాంప్లెక్స్ కు నేమ్ బోర్డ్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఎట్టకేలకు చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ కు నేమ్ బోర్డు ఏర్పాటు అయింది. గత కొన్నాళ్లుగా నేమ్ బోర్డు లేకపోయినా అధికారులు పట్టించుకోలేదు. దీంతో కొత్తగా వచ్చినవారు బస్సులను చూసి వెళ్లాలి తప్ప బస్ కాంప్లెక్స్ ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉండేది. ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ ఆధ్వర్యంలో గురువారం బోర్డును ఏర్పాటు చేశారు.అనకాపల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ గౌరీ చోడవరం ఆర్టీసీకాంప్లెక్స్ ను సందర్శించారు.స్త్రీశక్తి పథకంపై, ఆర్టీసీ మహిళలకు కల్పిస్తున్న సౌకర్యాల అడిగి తెలుసుకుంటున్నారు. అదేవిధంగా విచారణ కేంద్రానికి మరుగుదొడ్లకు బోర్డులు లేకపోవడంతో బోర్లు పెట్టించారు.




# విత్తన గణపతినీ పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**- విత్తన గణపతి విగ్రహాల పంపిణి**

**- బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్**

**తాండూరు, ఆగస్టు 21 :**

గణపతి భక్తి చాటీతే...వృక్షం సమాజానికి నడిపిస్తుందనిరాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ అన్నారు. గురువారం పట్టణంలో నిఎన్.ఎస్.పి ట్రస్ట్ కార్యాలయం లో విత్తన గణపతి విగ్రహాలను మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లు కోట్రక విజయలక్ష్మి, హిందూ ఉత్సవ్ సమితి ప్రెసిడెంట్ స్వప్న పరిమళ, ఎన్.ఎస్.పి ట్రస్ట్ చైర్ పర్సన్ శివాని తో కలిసి పంపిణీ చేశారు.ఈసందర్భంగా బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన గణపతి పంపిణి చేయడం జరిగిందన్నారు.విత్తన గణపతినీ పూజిద్దాంపర్యావరణాన్ని కాపాడుదామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని ప్రతిష్టాపించి పూజించాలన్నారు. నీటి కాలుష్యం కలగకుండా విత్తన గణపతిని ప్రతిష్టాపించి నిమజ్జనం రోజు వినాయకుని ఇంటి దగ్గరే నిమజ్జనం చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ప్రెసిడెంట్ బసంత్ , సోమనాథ్ , ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సెక్రటరీ మోహన్ గౌడ్ , సతీష్ , గణేష్ , వివిధ సంఘాల నాయకులు మల్లప్ప , గుండప్ప , పరమేష్ , రమేష్ , నర్సిములు , రవి , దీపక్ , భీమప్ప ఎన్ఎస్ పి ట్రస్ట్ సభ్యులు భాను , నరేష్ గౌడ్ , హరీష్ , విజయ్ , మహేష్ , మనోహర్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# తాండూరు మున్సిపల్ కమీషనర్‌గా బి.యాదగిరి బాధ్యతలు

**తాండూరు, ఆగస్టు 21,**



తాండూరు మున్సిపల్ నూతన కమీషనర్‌గా బి.యాదగిరి బాధ్యతలు చేపట్టారు. తాండూరు మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడంతో ఇక్కడ పనిచేసిన కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిని బదిలీ చేశారు.ఆయన స్థానంలో గురువారం గ్రేడ్ 3 స్థాయి అధికారి యాదగిరిని తాండూరు మున్సిపల్ కమీషనర్ గా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బాధ్యతలు తీసుకున్న అనంతరం కమిషనర్ యాదగిరి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

# యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు చోద్యం చూస్తున్న అధికారులు

## - సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 21

మిర్యాలగూడ నియోజకవర్గం లో ఎరువుల కొరత రోజు రోజు కు తీవ్రమవుతోందని . అవసరమైన యూరియా అందకపోవడంతో రైతన్న పరిస్థితి అగమ్యగోచరంగా తయారై యూరియా ల కోసం రోజంతా లైన్లో నిలబడాల్సిన దుస్థితి వచ్చిందని సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ పేర్కొన్నారు.. ఇది ముమ్మాటికి పాలకుల వైఫల్యమని కేంద్ర రాష్ట్ర పాలకులు ఒకరిపై ఒకరు నెపం మోపుతూ కాలయాపన చేస్తూ రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నరేంద్రమోడీ తలకెత్తుకున్న విధానాల తాలూకు దుష్పరిణామమే కారణం తప్ప వేరేకాదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఎరువులపై రైతులకిచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్రం బడ్జెట్లో నిధులను దిగ్గోసిందని పైగా తన దుర్మార్గం నుంచి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం, ప్రజల ఆరోగ్యం అనే సుభాషితాలను లంకించుకుందని వారు ఏద్దేవా చేశారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో రాష్ట్రానికి దాదాపు 9.80 లక్షల టన్నుల యూరియా అవసరముండగా 5.32 లక్షల టన్నులే సరఫరా చేసింది. అంటే దాదాపు సగానికి సగం కొరత రైతులను వెంటాడుతొందని దాని ఫలితం ఈ రోజు రైతాంగం పడుతున్న కష్టాలే అని పేర్కొన్నారు.

ఈ యేడు ముందస్తు రుతుపవనాల రాకతో రైతులు ఎంతగానో సంతోషడ్డారని ముందుగానే ఖరీఫ్కు మొగ్గుచూపారు. అయితే పంటలేసి రెండు నెలలు కావస్తున్నా ఎరువుల సరఫరాలో కేంద్రం మీనమేషాలు లెక్కిస్తోందని తెలిపారు.. .'ఏ విషయంలోనైనా సరే నష్టం జరిగితే ఊరుకోం, ప్రశ్నిస్తాం, నిలదీస్తాం' అని



చెప్పిన బీఆర్ఎస్ కూడా కేంద్రంపై నోరు మెదపడం లేదు.అధికారంలో లేమనే ధోరణిలో ప్రతిపక్షం, కేంద్రంతో సంప్రదింపులకు ఒకేగానీ సమరానికి నై అంటున్న అధికారపక్షం, మధ్యలో నష్టపోతున్నది మాత్రం పేద రైతాంగం. ఎందుకంటే, ఢిల్లీలో విన్నపాలు, వినతిపత్రాలతో సరిపెట్టిన రాష్ట్ర సర్కార్ స్పష్టమైన కార్యాచరణకు దిగకపోవడం కూడా రైతులకు పరోక్షంగా నష్టం చేయడం లాంటిదని రాజకీయ పార్టీల విధానాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయ కులు పిల్లుట్ల సైదులు,రామకృష్ణ, గోవిం దరెడ్డి, సైదమ్మ, వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్, కృష్ణయ్య, శ్రీనివాస్, నాగే శ్వర్రావు, ఆశీర్వాదం,తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 22

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల లో గురువారం ఆరోగ్య కేంద్రం పల్లె దవాఖాన మద్దిరాలలో డాక్టర్ అమూల్య సమక్షంలో సీజనల్ వ్యాధులు మరియు క్షయ వ్యాధి నిర్మూలన క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య 15 మంది నుండి తెమడ (కళ్ళె) నమూనాలను సేకరించి సి.బి నా.ట్ ల్యాబ్ కు పంపించడం జరిగినది క్షయ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు ( తగు జాగ్రత్తలు) తీసుకోవాలని మరియు వారం రోజులుగా రాత్రి పూట జ్వరం ఎడతెరపి లేకుండా దగ్గు తెమడలో రక్తపు చారలు రావడం ఆకలి మందగించడం బరువు తగ్గటం వంటి లక్షణాలు ఉన్నచో అనుమానిత క్షయ లక్షణాలుగా గుర్తించి మీ సమీప ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం లను సంప్రదించవలెను లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మద్దిరాలలో సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు వ్యాధి నిర్ధారణ అయితే క్షయ మందులు ఉచితంగా ఆరు నెలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇస్తారని క్రమం తప్పకుండా ప్రతిరోజు మందులు వేసుకుంటూ పౌష్టికాహారం తీసుకున్నచో 6 నెలలలో క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందని లేనిచో జబ్బు ముదిరి చికిత్స 18 నెలలు తీసుకోవాల్సి వస్తుందని ప్రజలను హెచ్చరించారు క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారు దగ్గిన తుమ్మిన తుంపరలు ఇతరులకు వ్యాపించకుండా మూతికి అడ్డుగా చేరుమాలు పెట్టుకోవాలని సూచించారు ఈ సందర్భంగా గ్రామస్తులకు వర్షాకాలంలో నీటి నిల్వలు మురికినీటి గుంటలలో నీళ్లు నిలవ ఉండటవలన దోమలు వృద్ధి చెంది మలేరియా డెంగ్యూ ఫైలేరియా మొదలగు విష జ్వరాలు డయేరియా వ్యాధులు వచ్చే



అవకాశం ఉందని కావున ప్రజలు ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం జరిగింది వర్షాకాలంలో తాగునీరు కలుషితం అవుట వలన టైఫాయిడ్ జ్వరం కామెర్ల వ్యాధి అమీబియాసిస్ డీసెంట్రి మొదలగు జబ్బులు వచ్చే అవకాశం ఉన్నందున నీటిని వేడి చేసి చల్లార్చి వడబోసి తాగాలి లేదా పరిశుభ్రమైన నీటిని తాగాలి త్రాగునీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో భూతరాజు శ్రీనివాసులు ఎం పి హెచ్ యు ఉష రాణి ల్యాబ్ టెక్నీషియన్ జె పల్లవి ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు విజయలక్ష్మి లింగమ్మ రేణుక మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వామి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల మెగా ఉపాధ్యాయుల సమావేశం

కేతపల్లి దేవరకొండ నీలగిరి వార్త

కేతేపల్లి మండలం భోప్పారంలో గల మహాత్మా జ్యోతిబా పూలే మూసి గురుకుల పాఠశాలలో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశ%శీ% ప్రిన్సిపాల్ వంటేపాక .సుధాకర్ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన సలహాలు,సూచనలు, సమస్యలు ప్రిన్సిపాల్ కు తెలియజేశారు.అందుకు సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి వివరించిన వెంటనే పాఠశాల శాశ్వత సమస్య అయినటువంటి ప్రాగనీటి కోసం ఆరో ప్లాంటును మంజూరు చేశారని తెలిపారు. అలాగే పాఠశాల భవన నిర్మాణంలో జరిగే జాప్యతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని మీరు కూడా మాతో కలిసి రావాలని తల్లిదండ్రులకు సూచించగా తల్లిదండ్రులు సైతం సానుకూలతను వ్యక్తం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తల్లిదండ్రులు సైతం భవిష్యత్తు ప్రణాళికలను పరిష్కారం చూపించే దిశగా ముందుకు రావాలని కోరారు. అందుకు తల్లిదండ్రులు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు పాఠశాల అభివృద్ధిలో ఎమ్మెల్యే కృషి పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు అనంతరం ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు



# యూరియా కొరత లేకుండా చూడాలి: సిపిఎం

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 21

మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వల్ల, రైతులకుసరైన సలహాలు ఇవ్వకపోవడం వల్ల ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జలాశయాలలో సమృద్ధిగా నీరు ఉండడంతో ఆయకట్టు కింద పూర్తిగా సాగులోకి వచ్చింది అన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నాటు వేసిన పైర్లు నెలరోజులు దాటుతున్నప్పటికీ యూరియా వేయక పోవడం వల్ల వరి పైర్లు దెబ్బతింటున్నాయన్నారు. రోజుల తరబడి ప్రాథమిక సహకార సంఘాల వద్ద పడికాపులు కాయాల్సి వస్తుందన్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో సాగు విస్తీర్ణం బట్టి యుద్ధ ప్రాతిపదికన మండలంలోని అన్ని సహకార సంఘాలకు, ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేమిడాల బిక్షం, వల్లమల్ల ఎల్లయ్య, బ్రహ్మచారి, బొమ్మగాని సీనయ్య, పాలకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో శాంతి సమావేశం


దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో వినాయక చవితి, నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఏ ఎస్ పి పి. మౌనిక అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ముస్లిం హిందూ కుల పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు.ఆర్డీవో రమణారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ ఎస్ పి పి. మౌనిక హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ హిందూ ముస్లిం సోదరులు శాంతిభద్రతలతో ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకొని నిమజ్జన శోభాయాత్రను జరుపుకోవాలని అన్నారు. వివిధ శాఖల కు సంబంధించిన అధికారులు తమ తమ శాఖల సమన్వయాన్ని చేసుకొని నిమజ్జనాన్ని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని తెలిపారు. పర్వతరాలు చెరువు దగ్గర నిమజ్జనం ఏర్పాట్లను చేస్తున్నట్లు వారు తెలిపారు. విద్యుత్ వైర్లు రూట్ మ్యాప్ ను గుంతలు రోడ్డును మరమ్మతులు చేయడం తదితర సమస్యలను పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. శాంతి సమావేశానికి విచ్చేసిన పట్టణ పుర ప్రముఖులు మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో శాంతి సమావేశ కమిటీని ఏర్పాటు చేయాలని పలువురు తెలిపారు. ముస్లిం హిందూ పుర ప్రముఖులు వారి యొక్క అభిప్రాయాలను ప్రశాంతంగా శాంతియుతంగా జరగడానికి సూచనలు అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రమణారెడ్డి, ఎంపీడీవో జానియల్, దేవరకొండ సీఐ భాస్కర్ రెడ్డి ,రూరల్ సీఐ బిస్వన్న, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్, విద్యుత్ ఏడి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ, శానిటరీ ఇన్స్పెక్టర్ సురికి శంకర్ గౌడ్, నక్క వెంకటేష్ యాదవ్, వసుకుల సుధాకర్, ఎండి యూనుస్, ఇలియాస్ పటేల్, నీల రవికుమార్, కర్నాటి సురేష్, ఎండి నజీర్ , తదితరులు పాల్గొన్నారు.




# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 21



గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు జరుపుకునే నిర్వాహకులు పోలీస్ శాఖ నుండి అనుమతులు పొందాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. డీజే లకు ఎలాంటి అనుమతులు లేవని, ఒకవేళ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దేవరకొండ వ్యాపారుల జేఏసీ ఆధ్వర్యంలో బంద్


తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు దేవరకొండ వ్యాపారుల జేఏసీ ఆధ్వర్యంలో మార్వాడి హటావో తెలంగాణ బచావో అనే నినాదంతో శుక్రవారం బంద్ కు పిలుపునియ్యడం జరిగిందని దేవరకొండ వ్యాపారుల జేఏసీ నాయకులు తెలిపారు. శు క్రవారం పట్టణంలోని కోదండ రామాలయం నుండి అన్ని రకాల వ్యాపారస్తులు గుజరాత్, రాజస్థాన్, మార్వాడి వ్యాపారం వ్యతిరేకిస్తూ మీనాక్షి సెంటర్ బస్టాండ్ వద్దకు ధర్నా నిర్వహించి వ్యాపారాలను బంద్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం వ్యాపారులంతా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీల బుచ్చయ్య, నూనె యాదగిరి, తాండూరు నరసయ్య , వనం శ్రీనివాస్, పున్న గోవర్ధన్, అంజద్, కుంచకూరి లక్ష్మణ్, నీల సుమన్, ముశిని అంజిబాబు, పగడిమర్రి శ్రీను, ఏర్వ కృష్ణయ్య, సత్తిరెడ్డి, రామాచారి, ఇతర వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.



# గణపతి మండపాలకు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరి ఏడి విద్యాసాగర్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని వినాయక చవితి పూర్వదినాన్ని పురస్కరించుకొని మండపాలు ఏర్పాటు చేసేటువంటి నిర్వాహకులు విధిగా విద్యుత్తు అధికారుల అనుమతి తీసుకోవాలని విద్యుత్ శాఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలు దేవరకొండ, కొండమల్లేపల్లి, చందంపేట, నేరేడు గొమ్మ, డిండి,పీఏ పల్లి మండలాల)గణేష్ పందిళ్లకు కావలసిన కరెంటు కొరకు తప్పనిసరిగా ఆయా మండలాల అధికారులచే అనుమతి తీసుకోవాల్సిందిగా


Proforma-I
Southern Power Distribution Company of Telangana Limited
Registration for Ganesh Pandals/Durgadevi Pandals 2025
Circle: Division: Section:

| | | |
|---|---|---|
| 1. | Name of the Association | |
| 2. | Name of the Organizer | |
| 3. | a) Address of the Ganesh Pandal<br>b) GPS coordinates | |
| 4. | Mobile Number | |
| 5. | Contracted Load (500W/1000W/1500W/2000W/ or more (if more Please specify Wattage) | |

This is to certify that the Electrical installations from the Lines are provided by me/ our association and entire responsibility of installation, Control with ON/OFF switch, maintenance, dismantling, safety, security to men and material lies with me/ our association only.

Signature of the Organizer

మరియు దిగువ ఇవ్వబడిన సమాచారం ఇవ్వగలరు.. అసోసియేషన్ పేరు ఆర్గనైజర్ పేరు %6% ఫోన్ నెంబర్ జిపిఎస్ లొకేషన్ . లైటింగ్ కొరకు నాణ్యమైన ఎం సి బి లు %6% సర్వీస్ వైర్లను వాడవలెను. గణేష్ మండపాలకు కు వాడే కరెంటు లోడ్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకుని లోడ్ చార్జ్ పే చేయాలని... పైన తెలిపిన సమాచారం ఇవ్వని ఎడల వారికి విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. ఏదైనా సమస్య ఉంటే తక్షణమే ఆ ఏరియా లైన్మెన్ కు, ఏ ఈ కు ఫోన్ చేసి తగు సేవలను పొందగలరు. కమిటీ మెంబర్స్ కు తెలియజేయునది గణేష్ నిమజ్జనం జరిగేంతవరకు కరెంటు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అక్కడ పిల్లలకు జాగ్రత్తలు వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం లేకుండా కరెంటుతో పనిచేయకూడదని తెలియజేస్తున్నాను.

# అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదు

## ప్రతి ఒక్కరికి సమాజసేవ చేయాలనే తపన ఉండాలి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 21:

:మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజగోపాల్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి ఆదర్శ నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం గట్టుప్పల్ మండల కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.సరస్వతి శిశు మందిర్ భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో కట్టించిన ఇడెం శ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించారు... ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయాలనే తపన ఉండాలని, కుటుంబం కోసమే కాకుండా సమాజం కోసం కూడా ఆలోచన చేసినప్పుడే సమాజంలో పేదరికం అనేది వెళ్లిపోతుందని వెల్లడించారు.భగవంతుడి ఆశీర్వాదం వల్ల ఆర్థికంగా బలంగా ఉండి సమాజానికి సేవచేసే శక్తి ఉండి కూడా సమాజ సేవ చేయకపోవడం నా దృష్టిలో నేరమన్నారు.సహాయం చేయాలంటే వందల కోట్ల రూపాయలు అవసరం లేదని సాయం చేయాలన్న మనసు బుద్ధి ఉండాలి అన్నారు. ధనవంతులు, మేధావులు, చదువుకున్న వారు పేదల పక్షాన పని చేయాలని అప్పుడు పేదలకు కష్టాలు ఉండవని చెప్పారు. బడి అంటే గుడి లాంటిదని గ్రామాలలో ఒక్కొక్క కులానికి ఒక గుడి ఉంటుందని కానీ ఊరందరి గుడి...బడి అన్నారు.మొదటి విడతగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తానని, ప్రభుత్వం ద్వారా కొందరు వ్యక్తుల సహాయ సహకారాల ద్వారా అభివృద్ధి చేసుకుందామన్నారు. సమాజంలో సేవ చేయాలనే సంకల్పంతో ముందుకెళ్లాలని సందర్భంగా పిలుపునిచ్చారు. ఇడెం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సరస్వతి విద్యాపీఠం తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు, ఎన్ఏపీఈ డైరెక్టర్ చిప్పా ప్రభాకర్, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,పీఏసీ చైర్మన్ చిలువేరు చంద్రయ్య, ఇడంభాస్కర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నామని జగన్నాథం, కంచుకట్ల సంపత్, వీరమల్ల శ్రీశైలం, నామని గోపాల్, చెరిపల్లిసత్తయ్య, చనమల్ల వెంకటరమణారెడ్డి,నామనిబుచ్చయ్య, సామల యాదయ్య, చెరిపెల్లి ఆంజనేయులు,బొడిగ వెంకటేష్, దోర్నాల భరద్వాజ్, గాజుల అనిల్, చిలుకూరి అంజయ్య, శిశుమందిర్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# గంజిహాళ్లి సర్పంచ్ తోలు లింగమ్మ మృతి

నీలాగిరి వార్త ఆగష్టు 21



గంజిహాళ్లి గ్రామ సర్పంచ్ తోలు లింగమ్మ (72) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. బంధువుల పెళ్లి నుంచి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోవడంతో తలకు తీవ్ర గాయమై, ఎమ్మిగనూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చివరి శ్వాస విడిచారు.
గత వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్‌గా గెలిచిన ఆమె, తన పదవీకాలంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందారు. సేవా భావంతో పనిచేసిన లింగమ్మ మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర విషాదం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము. అంత్యక్రియలు రేపు ఉదయం 10 గంటలకు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# పాడేరు బి వి కె పాఠశాల రాష్ట్ర స్థాయి ఆటల పోటీలో ప్రతిభ

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

ఈనెల 14 15 తేదీలో పాడేరు బి వి కె పాఠశాల లో నిర్వహించిన ఆటల పోటీలో ప్రతిభ కనబరిచి అండర్ 17 లో కోకో లో మొదటి స్థానం, కబడ్డీ 2వ స్థానం బాల బాలికలు గెలుపొందారు. అలాగే వివిధ గేమ్స్ లో గెలుపొంది 17,18 ,19 తేదీలో విశాఖపట్నం లో నిర్వహించిన ఆటల పోటీలో కూడా చక్కటి ఆట నైపుణ్యం ప్రదర్శించి ఆటలతో పాటు హై జంప్ లాంగ్ జంప్, రన్నింగ్ లో ఇన్నింగ్స్ సాధించి ఈనెల 24 న బెంగుళూరు లో జరిగే అండర్ 17 కబడ్డీ పోటీల్లో ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వై ఆచారి,కరస్పాండెంట్ టి బాబూరావు విలేఖర్లకు తెలిపారు. కాగా ఎంపికైన విద్యార్థులకుపాఠశాల సిబ్బంది అందరం అభినందనలు తెలిజేస్తున్నామన్నారు.



# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలీ

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా,ముంచంగిపుట్టు మండలం, అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)అఖిల భారత కమిటీ పిలుపు మేరకు ముంచంగిపుట్టు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది,ఈ సందర్భంగా జరిగిన సభలో సీఐటీయూ మండల కార్యదర్శి కొర్రా శంకర్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు,మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదు,ఈ కాలంలో పనిభారం పెరిగింది,42 రోజులు చరిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జులైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారు,అయిన ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదు,అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదు,పోషణ ట్రాకరు,బాలసంజీవని యాప్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదు, ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా ఉంది,కానీ అధికారులు లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్,ఓటిపి, ఎఫ్ఆర్ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీ లు అనేక ఇబ్బందులు పడుతున్నారు,సరుకులు అన్ని ఒక్కసారిగా రావడంలేదు,నెట్ సిగ్నల్ లేకపోవడం సర్వర్లు పని చేయపోవడం వలన లబ్ధిదార్లందరూ ఇబ్బందులు పడుతున్నారు, అంగన్వాడీ యూనియన్ మండల కార్యదర్శి ఎస్.ఈశ్వరి మాట్లాడుతూ మేము 42 రోజుల పాటు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనిచో భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వం బాధ్యత వహించ వలసి ఉంటుందని తెలియజేస్తున్నాం, ఇందులో నాయకులు కె.మౌలమ్మ,భవాని,గంగ భవాని,అమ్మాజీ,చిలకమ్మచంద్రకళ,పార్వతి పాల్గొన్నారు,



# వినాయక చవితి కి అనుమతులు తప్పనిసరి ఎస్సై రామకృష్ణ

ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి



వినాయక చవితి సందర్భం గా గ్రామాలలో వినాయక ప్రతిమ పెట్టాలని అనుకున్న వారు ఒక కమిటీ గా ఏర్పడి వారి ఆధార్ కార్డ్ లు పట్టుకుని పోలీస్ స్టేషన్ నందు రిజిస్టర్ చేసుకోవాలనీ రామకృష్ణ సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండపాలు నిర్మాణం ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నిర్మించాలనీ, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, పంచాయతీ రాజ్ డిపోర్టమెంట్ నుండి అనుమతి తీసుకోవాలనీ,స్కూల్స్, హాస్పిటల్ సమీపం లో పెద్ద సౌండ్ సిస్టం లు ఏర్పాటు చేయరాదనీ, ఇతర మతాలు వర్గాలు, పార్టీలు కించ పరిచే విధం గా పాటలు నాటికలు చేయరాదనీ, స్టేజి ప్రోగ్రామ్ పెట్టాలనుకున్నవారు ముందుగానే పర్మిషన్స్ తీసుకోవాలనీ, మెయిన్ రోడ్ లో వాహనాలు అడ్డగించి చందాలు వాసులు చేయరాదనీ, ఎవరైనా సరే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కి పాల్పడితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడతాయనీ హెచ్చరించారు.

# 1962 వెటర్నరీ అంబులెన్స్ భవ్య సంస్థ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## - ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

1962 అంబులెన్స్ నిర్వహణ భవ్య సంస్థ ఓఈ కిల్లారి. రాజేష్, హెచ్ ఆర్ రవితేజ వ్యవహార శైలిపై తక్షణమే ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన విలేఖర్లకు ఒక ప్రకటన విడుదల చేస్తూ..... గతంలో 1962 పశుసంవర్ధక శాఖ జి వి కె సంస్థ అంబులెన్స్ లో పేరవెట్లుగా, పైలట్లుగా రెండు సంవత్సరాల పైబడి ఉద్యోగం చేస్తున్న సమయంలో 1962 భవ్య హెల్త్ సంస్థ ప్రైవేట్ లిమిటెడ్ వారు టెండర్లు తీసుకున్న తర్వాత కొంతమందికి తేదీ 30 ఏప్రిల్ 2025 నా, మీరు భవ్య సంస్థలో ఉద్యోగాలకు అర్హులు అని చెప్పి ఆఫర్ లెటర్ కూడా ఇచ్చారనీ. మూడు నెలల తర్వాత కాసులకు కక్కుర్తి పడి.ఒక్కొక్క ఉద్యోగి నుంచి రూ 50వేల రూపాయలు మాకు ఇవ్వాలనీ అప్పుడే ఉద్యోగం కంటిన్యూ చేస్తామని చింతపల్లి పెరవెట్ కి చెప్పటంతో ఆమె ఇవ్వకపోవడంతో కుంటి సాకులతో ఆమెకు క్వాలిఫికేషన్ లేదనీ డ్యూటీకి రావద్దు అనితెగేసి చేపాడు, అంతేకాదు పెదబయలు అంబులెన్స్ పైలట్ గా పనిచేస్తున్న వ్యక్తిని ఏదో కారణాలు చూపించి డ్యూటీ నుండి వదిలించి వేరే వ్యక్తి దగ్గర డబ్బులు తీసుకుని పెదబయలు లో డైరెక్ట్ గా వచ్చి పైలట్ గా నియమించి కిల్లారి రాజేష్ వెళ్లిపోవడం జరిగిందనీ. అల్లూరి జిల్లాలో 4 లొకేషన్ లో అందరూ ఒకే కాలేజ్ ఒక క్వాలిఫికేషన్ చదివిన వాళ్లు డ్యూటీలు మాత్రం కంటిన్యూ చేస్తున్నారనీ. డబ్బులు ఇవ్వకపోతే మాత్రం కుంటి సాకులతో ఉద్యోగాల నుండి తీసివేస్తున్నారనీ. పెదబయలు అంబులెన్స్ డ్రైవర్ ని తీసివేసి మరొక్క డ్రైవర్ని జ్యానింగ్ చేసుకొన్నారని. అయితే ఆయన కూడా డబ్బులుకట్టలేక మానివేయడంతో నెల రోజులుగా బండి నిలిచిపోవడం జరిగిందనీ, అదేవిధంగా చింతపల్లి కూడా నెలరోజులుగా అంబులెన్స్ తిరగ కపోవడంతో ఆదివాసి ప్రాంతంలో ఎమర్జెన్సీ సేవలు ఏరకంగా భవ్య సంస్థ వాళ్ళు ఇస్తున్నారో అర్థంచేసుకోవాలి భవ్య సంస్థ పరిస్థితి ఎలా ఉందో అర్థం



చేసుకోవాలి. ఆదివాసి ప్రాంతంలో మాకు ఎవరు అడుగుతారన్న ధీమాతో వ్యవహరిస్తున్నారని ఇదిలా ఉండగా 1962 వెటర్నరీ అంబులెన్స్ పాడేరు, పెదబయలు, చింతపల్లి, అరకు , లొకేషన్ లో ప్రతి వెహికల్ కి ఒక డాక్టర్ ఉండవలసి ఉన్నప్పటికీ, పశువర్ధక శాఖ భవ్య సంస్థ ఓఇ కిల్లారి రాజేష్, హెచ్ ఆర్ రవితేజ వాళ్ళు మాత్రం ఎవరికి తెలియకుండా చక్కగా మేనేజ్ చేసుకుంటూ మాకు అడిగేది ఎవరు అన్న చందంగా భవ్య సంస్థలో పనిచేసే వాళ్లు వ్యవహరిస్తున్నారని, 1962 అంబులెన్స్ ప్రైవేటు అవసరాల నిమిత్తం ఎక్కడ ఉపయోగించరాదు కానీ ఓఇ కిల్లారి రాజేష్ అనుమతిస్తే ఏమైనా చేయవచ్చు అనే మాదిరిగా తయారైందని. ఆదివాసి ప్రాంతంలో అమాయక ఆదివాసులకు ఉద్యోగాల పేరిట మోసం చేస్తున్న భవ్య కంపెనీ సంస్థ రాజేష్,రవితేజ లపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని, వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా డప్పాడి వెంకటరమణ ప్రమాణ స్వీకరణ

## మాజీ ఎమ్మెల్యే, జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ పలువురు హాజరు

పాడేరునీలగిరి వార్త ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత దాదాపుగా అన్నిరకాల కేటగిరీల సంస్థగతుల చైర్మన్ పదవులు, డైరెక్టర్ లు భర్తీ చేస్తూ వచ్చింది. అందులో భాగంగానే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్లతో పాటు డైరెక్టర్ లను ప్రకటించిన విషయం తెలిసిందే...! వారి ప్రమాణ స్వీకరణ కార్యక్రమలు ఇప్పటికే డివిజన్ లో ప్రారంభం కావడంతో అందులో భాగంగానే గురువారం
అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా డప్పాడి వెంకటరమణ ప్రమాణ స్వీకరణ చేశారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే పాడేరు నియోజకవర్గం ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి పర్యవేక్షణలో జరిగింది. ఆమె దగ్గరుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి చైర్మన్ తో పాటు డైరెక్టర్ లైనా మర్రి కొండబాబు, వంపూరు రమేష్ లను కూడా ప్రమణ స్వీకరణ చేసే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూపార్టీ కోసం, అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని, అనేక సంక్షేమ కార్యక్రమాలతో అలాగే అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు పోయే విధంగా సాగుతుందని, స్త్రీ నిధి పథకం ద్వారా స్త్రీలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీఠం వేసిందని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి స్థానిక సంస్థలకు కూటమి ప్రభుత్వం నిలబెట్టిన వ్యక్తులనే గెలిపించుకోవాలని అలాగే సర్వత్రిక ఎన్నికల్లో కూడా గెలిచే విధంగా పార్టీని బలోపేతం చేయాలని గతంలో వైసిపి ప్రభుత్వం చేసినటువంటి మోసపూరిత హామీలను వారి చేసినటువంటి మోసాలను ఎండగడుతూ ప్రజలకు వివరిస్తూ ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం



ద్వారా అందించినటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింతగా బలోపేతం చేయాలని ఆమె కోరారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి ఏదో ఒక పదవి కూటమి ప్రభుత్వం కట్టబెడుతుందని ఆమె అన్నారు.పార్టీ కట్టుబాట్లను అనుసరిస్తూ పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను చేసుకుంటూ పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలను సూచించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జానపద కళాల మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు . గంగులయ్య, బి సి సెల్ రాష్ట్ర ఉప అధ్యక్షులు గోవింద్' మాస్టర్, పాడేరు ఎం పి పి రత్న కుమారి, శివ కుమార్ (వైఎస్ ఎం పి పి) కిముడు కళ్యాణం, దొరబాబు, నాగేశ్వరరావు, రొబ్బి రాము, ఉషారాణి, పాల్గొన్నారు.

# బైకు తస్కరించిన కేసులో సంద్ర అజయ్ అరెస్ట్ రెండు బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు

మార్కాపురం , ఆగష్టు 21, నీలగిరి వార్తా ప్రతినిధి

మార్కాపురం పట్టణం లోని సర్కిల్ పోలీస్ కార్యాలయం లో సి ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ మార్కాపురం పట్టణానికి చెందిన నారాయణం శ్రీనివాసులు అనే ఫిర్యాది యొక్క హీరో హెచ్ ఎఫ్ ఢిలక్స్ మోటార్ సైకిల్ చోరికి గురి అయినట్లు ఆగష్టు 12 న ఎస్ వి కే పి కళాశాల ఎదురుగా ఉన్న వక్కలగడ్డ అపార్ట్మెంట్ ఎదురుగా పార్కింగ్ చేసిన సందర్భం లో పోయిందని ఆగష్టు 19 న మార్కాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయటం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్ పి ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డి ఎస్ పి యూ నాగరాజు పర్యవేక్షణ లో సి ఐ సుబ్బారావు, ఎస్ ఐ లు ఎం సైదుబాబు, రాజమోహన్ రావు, అంకమరావునేత్రత్వంలో త్వరితగతిన దర్యాప్తు చేసి ముద్దాయి అయిన వై చెర్లోపల్లె గ్రామానికి చెందిన సంద్ర అజయ్ ను ఆగష్టు 21 న పట్టణం లోని సహారా పెట్రోల్ బంక్ దగ్గరలో గల ఘని ఫోమ్ వాటర్ సర్వీస్ సెంటర్ వద్ద అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. చెడువ్యసనాలకు అలవాటు పడి, కూలీపని చేయగా వచ్చిన డబ్బులు సరిపోక దొంగతనాలు చేస్తున్నట్లు ముద్దాయి అంగీకరించాడని అతని వద్ద ఉన్న ఫిర్యాది బైకును, మరో బైకును స్వాదిన పరుచుకుని సదరు ముద్దాయిని ఏ జే ఎఫ్ సి ఎం కోర్టు మార్కాపురం వద్దకు రిమాండ్ నిమిత్తం పంపవలసి ఉన్నదని మీడియా సమావేశంలో వివరించారు.



# మరిడిమాంబ అమ్మవారి కి 50 తులాల వెండి ఆభరణాలు వితరణ

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని నరసయ్యపేట గ్రామంలో వేంచేసిన మరిడిమాంబ అమ్మవారికి గురువారం భక్తులు 50 తులాలు వెండి ఆభరణాలు వితరణ చేశారు. గాంధీ గ్రామం, నరసయ్యపేట గ్రామాలకు చెందిన మరిమాంబ అమ్మవారు కి మొక్కుబడులు చెల్లిస్తే తమ ప్రయత్నాలు, కోరికలు నెరవేరుతాయనేది ఇక్కడి భక్తుల నమ్మకం సనాతన సాంప్రదాయం. గాంధీ గ్రామం చెందినటువంటి దాకమర్రి అప్పారావు చెల్లెమ్మ కుమార్తె పైడిశెట్టి మణమ్మ, అప్పారావు లు, వారి కుమార్తె పూర్ణిమ మోహన్ లు సుమారు 50 తులాల వెండి కడియాలు, కుంకుమ భరణి శ్రీ మరిడి మాంబ అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జొన్నాడ కన్నారావు, రాము, దాతల కుటుంబ సభ్యులు, గుడి పూజారమ్మ పోలమర్శెట్టి విజయలక్ష్మి, కోయిలాడ రాజు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పర్యటన విజయవంతం చేయాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ నాగరాజు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా సెప్టెంబర్ ఒకటో తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి విచ్చేస్తున్న సందర్భంగా బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి, కొవ్వూరు మండల ఇన్చార్జ్ చెట్టుపల్లి శివ నాగరాజు అన్నారు. కొవ్వూరు పట్టణంలోని గురువారం బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నాగరాజు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో బిజెపి పార్టీ ఎంతో బలోపితంగా ఉందని, కుల మత చిన్న పెద్ద తేడా లేకుండా అందర్నీ ఆహ్వానించడం జరుగుతుందని అన్నారు. మండలంలోని బూత్ కమిటీ సభ్యులను కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కృషి చేయాలని తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్యాలరావు, కెల్లా కేశవ్ తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# వినాయక చవితి ఏర్పాట్లపై పరిశీలన జరిపిన ఏసీ సుధా

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి



ఈనెల 27 నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధా గురువారం సాయంత్రం చోడవరం స్వయంభు విఘ్నేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వయంభు ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లపై ఈవో తో చర్చించారు ఆలయ పరిసరాలు పరిశీలించి ఒకవేళ వర్షాభావ పరిస్థితులు ఎదురైతే భక్తులకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా క్యూలైన్లు వంటివి జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. అలాగే పారిశుధ్యం మంచినీరు వడ్డీ సౌకర్యాలు కూడా కల్పించాలని చెప్పారు. అలాగే ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ ఒక్క సూచించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది చోడవరంలో స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లు పరిశీలించేందుకు వచ్చామన్నారు. అధికారులకు కావాల్సిన సలహాలు సూచనలు అందించమని ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ చర్యలు తీసుకుంటున్నట్టు ఏ.సి చెప్పారు.

# నాంది పూజతో నడయాడిన శ్వేతార్కలయం

## శ్వేతార్కలో ప్రారంభమైన16 రోజుల నవరాత్రి ఉత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ క్షేత్రంలో 2025 గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకలు నేటితో ప్రారంభమయ్యాయి తొలుత స్వామివారికి ఉదయం ఐదు గంటలు 30 నిమిషాలకు సుప్రభాత సేవ అనంతరం శ్వేతార్క గణపతి స్వామి వారి సహస్రనామ స్తోత్రం పారాయణము అనంతరం స్వామివారికి అభిషేకము అర్చన హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం భక్తుల గోత్ర అమలచే విశేష పూజలు అనంతరం మండపస్థిత ఆవాహిథ దేవత నవగ్రహ పూజ హెూమము 16 రోజుల పాటు ఉత్సవ పూజ పంచాంగ దీక్షతో గణేశ యాగము అనంతరం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక శివాభిషేకం సహస్రనామార్చన సహస్ర మోదకాలతో సహస్రనామార్చన అనంతరం సాయంత్రం ఏడు గంటలకు శ్రీమతి నాంపల్లి నాగా శ్రీ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది అనంతరం ఏడు గంటల 30 నిమిషాలకు రాజ దర్బారు సేవ నిర్వహించడం జరిగింది ఈభక్తులందరికీ మధ్యాహ్నము రాత్రి వేళల్లో మహా అన్నదానం జరిగింది కార్యక్రమాలు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు గజవాడ అనంతశర్మ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి మనోజ్ త్రిపాటి హరికృష్ణ మరియు దేవాలయ కార్యకర్తలు ఉమాదేవి ఉమారాణి భాగ్యలక్ష్మి రాధా సుజాత సులోచన సునీత అనురాధ వెంకటసై గంటా సీనమ్మ విజయ కోటి కవిత సాయి తేజ స్వరూప్ చంద్ ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.



# మానవ అక్రమరవాణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మానవ అక్రమ రవాణా ఒక హీనమైన నేరమని, మనుషులను అమ్మడం లేదా కొనడం లాంటి అనైతిక చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (%ూఃుఖ% ) ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా విభాగం (%ూఃుఖ%, వరంగల్ పోలీస్ కమిషనరేట్ వారి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల, బీమారం, హన్మకొండ నందు సుమారు 200 మంది విద్యార్తినులకు మానవ అక్రమ రవాణా బాలల సంక్షేమం పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి స్వప్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వచ్చిన మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (%ూఃుఖ% ) ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ గారు మాట్లాడుతూ 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు చాలా కీలకమని ఇలాంటి కిషోర్ దశలోనే ప్రలోభాలకు గురై ఇతరుల చేతుల్లో మోసపోయే అవకాశం ఉంది గనుక అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని తెలియజేశారు. బాలలు ఏ విషయమైనా తల్లిదండ్రులతో పంచుకునే స్నేహపూర్వక వాతావరణము ఏర్పర్చుకోవాలని , అపరిచితులతో చనువుగా ఉండకూడదని, మొబైల్ వాడకం తగ్గించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని చెప్పినారు. ముఖ్యంగా పిల్లలను భిక్షాటన చేయించడం, మాదకద్రవ్యాల సరాపరకు వాడుకోవడం, బాల కార్మికులుగా మార్చడం, యుక్త వయసులోకి వచ్చిన వారిని అనైతిక చర్యల్లోకి దింపడం, బాల్య వివాహాలు వంటివి మీ దృష్టికి వస్తే 1098 %శీశ్రీశ్రీ-టతీవవ% నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు మరియు 1098 , 100 , 1930 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ అవగహన కార్యక్రమం లో సుమారు 200 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ %ూఃుఖ% సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి, పీసీ రామారావు, హెూంగార్డ్ పాష పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# నూకలమర్రి తీజ్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని బాస్య నాయక్ తండాలో తీజ్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్థానికులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు గ్రామస్తులతో మాట్లాడుతూ ఆచార సంప్రదాయాలకు అద్దం పట్టే తీజ్ వంటి పండుగ సామాజిక ఐక్యతకు దోహదం చేస్తాయని తెలిపారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచి ప్రజా ప్రతినిధులు తండా నాయకుడు రాజు నాయక్ తిరుపతి నాయక్ శ్రీనివాస్ నాయక్ తిరుపతి నాయక్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# శ్రీ పోచమ్మ ఆలయంలో అమ్మవారి వెండి తొడుగులు బహుకరించిన

## మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కుటుంబ సభ్యులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.





గురువారం మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు లక్ష్మి- సారయ్య దంపతులు 25వ డివిజన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బస్వరాజు శిరిష- శ్రీ మాన్ దంపతులు వారి అమ్మమ్మ ఊరైన హంటర్ రోడ్ లోని రోకండ్ల శాయంపేట గ్రామంలో గల స్వయంభు శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలోని అమ్మవారికి వారు బహూకరించిన వెండి తొడుగులను విగ్రహానికి అలంకరించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి

## - ముదిగొండ సిఐ వడ్డేపల్లి మురళీ

ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్టు 21:




రాబోయే వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలో గణేష్ మండపాలను ఏర్పాటు చేయాలనుకునే కమిటీలు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని ముదిగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వడ్డేపల్లి మురళీ తెలిపారు. స్థలదాత అంగీకారం తప్పనిసరి మండపం ఏర్పాటు చేయబోయే స్థలానికి యజమాని నుంచి అంగీకార పత్రం తప్పనిసరిగా సమర్పించాలని ఆయన సూచించారు. రోడ్డు మధ్యలో లేదా ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రదేశాల్లో మండపాలను ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు.

విద్యుత్ శాఖ పత్రాలు కూడా ఇవ్వాలి మండపంలో విద్యుత్ వాడాలంటే ముందుగా విద్యుత్ శాఖ నుంచి అనుమతి పత్రాలు తీసుకోవాలని, వాటిని పోలీస్ శాఖకు సమర్పించాల్సి ఉంటుందని సిఐ తెలిపారు.డీజే సౌండ్స్ నిషేధం వినాయక మండపాల వద్ద డీజే సౌండ్స్ వాడటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. పండుగ శాంతి భద్రతలకు భంగం కలగకుండా నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు పోలీస్ శాఖ అనుమతి లేకుండా మండపాలను ఏర్పాటు చేస్తే లేదా చట్టం ఉల్లంఘిస్తే సంబంధిత కమిటీలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వడ్డేపల్లి మురళీ హెచ్చరించారు. ప్రజలకూ పిలుపు వినాయక చవితి పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని ప్రజలను ఆయన కోరారు.

# సైబర్ నేరస్తుడికి శిక్ష

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



సైబర్ నేరాలకు అలవాటు పడిన నిందితుడు బిదూర్ మహతో, వయసు: 35 సంవత్సరాలు, జంతారా జిల్లా, ఝూర?ండ్ రాష్ట్రానికి చెందిన వాడు. ఇతను తరచుగా ఆన్లైన్ మోసాలు, చాటింగ్ మోసాలకు పాల్పడుతూ, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కాకతీయ విశ్వవిద్యాలయం పోలీస్ స్టేషన్లో 2 కేసులు, సుబేదారి పోలీస్ స్టేషన్లో 2 కేసులు, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదయ్యాయి. నిందితుడు బిదూర్ మహతో, జూపాక అర్చన అనే వ్యక్తికి ఫోన్ చేసి ఎస్బిఐ క్రెడిట్ కార్డుకు సంబంధించిన అధికారినంటూ , రూ. 63,837/- మోసం చేశాడు. బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు తో కేయుసి పోలీసులు కేసు నమోదు ఈ కేసు ఆధారంగా నిందితుడిని పీటీ వారెంట్ మీద కోర్టు హాజరు పరచగా, విచారణ అధికారి చార్జ్షీట్ దాఖలు చేశారు.తదనంతరం, 20-08-2025 న మాననీయులు %×××% అదనపు జేఎఫ్సిఎం కోర్టు, హన్మకొండ నిందితుడిని దోషిగా నిర్ధారించి, ఒక సంవత్సరం 29 రోజుల జైలు శిక్షతో పాటు రూ. 5,000/- జరిమానా విధించింది.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (%ు+జూదీ%) ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఎవరికైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్ లేదా %ఓఎవతీఓతీఅఎవ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు. ఇలా ఫిర్యాదు చేయడం ద్వారా కోర్టుల ద్వారా నిందితులకు శిక్షలు విధింపచేయడమే కాకుండా, మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు.

- గిరి కుమార్ కల్కోటా స్టేషన్ హౌస్ ఆఫీసర్/డీఎస్పీ
సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వరంగల్

# ప్రదీప్ రావు ప్యానల్ ఘనవిజయం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ కు నిర్వహించిన ఎన్నికల్లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్యానల్ ఘన విజయం సాధించింది. గురువారం ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏవీవీ కళాశాలలో ఎన్నికల పర్వం నిర్వహించారు. అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లో మొత్తం 6,368 మంది ఓటర్లు ఉండగా అందులో 2,442 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి వాల్యా నాయక్ వెల్లడించారు. పోలింగ్ శాతం 39.34 శాతం నమోదైనట్లు ఆయన ప్రకటించారు. ఓటింగ్ పూర్తియిన వెంటనే కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఎన్నికల్లో తన ప్యానల్ విజయం సాధించిన తర్వాత ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంకును తెలంగాణ రాష్ట్ర మొత్తం విస్తరిస్తామంటూ ప్రకటించారు. రూ. 400 కోట్లతో వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతోందన్నారు. ఓ పార్టీ వ్యక్తిని అయినప్పటికీ బ్యాంక్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తన ప్యానల్ ను గెలిపించడం సంతోషదాయకం అన్నారు. కొంతమంది వ్యక్తులు కావాలనే తనపై దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. అన్ని పార్టీల నాయకులు కలిసి రావడంవల్లే ఈ విజయం లభించిందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి : జెడ్పీడీ ఆశాలత

ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్టు 21:

ముదిగొండ మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారులకు సూచనలున్యూ లక్ష్మీపురం, ఖానాపురం, పండ్రేగుపల్లి గ్రామాల్లో జరుగుతున్న ఇండ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి, పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తి చేయాలని అవగాహన కల్పించారు.

పారిశుద్ధ్యం, జ్వరాల సర్వేపై దృష్టి గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, జ్వరాల సర్వేను క్రమం తప్పకుండా నిర్వహించాలని, డెంగ్యూ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేయాలని కూడా అధికారులకు ఆదేశించారు.పథకాలపై సమీక్ష ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ వంటి పథకాల పురోగతిని ఆమె సమీక్షించారు. పనులు సమయానికి పూర్తవ్వాలని, ప్రజలకు లబ్ధి అందేలా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఎంపీవో వాల్మీకి కిషోర్, హౌసింగ్ ఏఈ సతీష్, గ్రామ కార్యదర్శి డి. సురేష్, పంచాయతీ కార్యదర్శులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అజ్గర్, సీహెచ్ నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సుధాకర్ , సంపత్ కుమార్, రవీందర్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, జె. శ్రీనివాస్ , శ్రీనివాస్ రావు, రమేశ్, ప్రభాకర్, కిషన్ రావు, రవీందర్, ప్రభాకర్ , కీర్తి నాగరాజు, నరేందర్ , వెంకటస్వామి గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై పట్టీలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సూచించారు.



# సీనియర్ సిటీజన్స్ సమసజానికి మార్గ నిర్దేశకులు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త

నడుస్తున్న సమాజానికి సీనియర్ సిటీజన్స్ మార్గదర్శకులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ అన్నారు.గురువారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో ఏర్పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "తల్లిదండ్రులను దైవసమానులుగా భావించినప్పుడే మనిషి విలువకు అర్థం అన్నారు. చట్టపరమైన వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సీనియర్ సిటీజన్స్ సమాజంలో గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు ఆచరణరూపం దాల్చడానికి డి.ఎల్.ఎస్.ఏ. కృషిచేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులు ఉంటారని, వారిని ఏ విధంగా కూడా ఇబ్బందుల పడనీయకుండా కుటుంబ సభ్యులు చూసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.సుధీర్ మాట్లాడుతూ "వృద్ధులను గౌరవించడం మన ధర్మం, వారికి బ్రతుకు భరోసా కల్పించడం మన ధ్యేయం, వారిని ఆదరించడం మన కర్తవ్యం, వారి పట్ల ప్రేమ చూపడం మనిషి తరం యొక్క నిజమైన నిర్వచనం అని తెలిపారు.సీనియర్ న్యాయవాది తీగల.జీవన్ గౌడ్ మాట్లాడుతూ "వృద్ధుల పాత్ర ఎంతో విలువైనదిగా తెలిపారు. వృద్ధులు అంటే వయసు పెరిగిన వారు కాదు, జీవన అనుభవాల ఖజానా, జ్ఞాన సంపదగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, న్యాయవాదులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఢిల్లీ విలేకరుల సమావేశంలో ఎంపీ లు వద్దిరాజు రవిచంద్ర, కెఆర్ సురేష్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ రాష్ట్రం,ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారానికి తమ పార్టీ పార్లమెంట్ లోపల,బయట మొక్కవోని దీక్షతో కృషి సల్పుతున్నదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పార్లమెంట్ ప్రస్తుత సమావేశాలలో బీఆర్ఎస్ నలుగురు సభ్యులం రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు.ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డితో కలిసి ఢిల్లీ తెలంగాణ భవన్ లో గురువారం విలేకరులతో మాట్లాడారు.తెలంగాణలో నెలకొన్న యూరియా కొరత తీవ్రత గురించి ఈనెల 12వతేదీన కేంద్ర ప్రభుత్వం దృష్టికి తేవడమే కాక పలు సందర్భాల్లో మంత్రులను కలిసి వివరించామన్నారు. రసాయానాలు,ఎరువుల శాఖ మంత్రి జే.పీ.నడ్డాను ఈరోజు కలిసి తెలంగాణ రైతాంగాన్ని తక్షణమే ఆదుకునేందుకు 2లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపవలసిందిగా కోరడంతో సానుకూలంగా స్పందించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రాష్ట్రానికి వెంటనే 10వేల మెట్రిక్,ఆ తర్వాత 15 వేల మెట్రిక్,వారంలోగా 50వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందిస్తామని,అటు తర్వాత మొత్తంగా 2లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేస్తామని మంత్రి నడ్డా హామీనిచ్చారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో 24గంటల ఉచిత విద్యుత్ సరఫరాతో పాటు విత్తనాలు, ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవడంతో ధాన్యం దిగుబడి 3లక్షల మెట్రిక్ టన్నులకు చేరిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.కాంగ్రెస్ పదేపదే చెప్పిన మార్పు ఈ యూరియా తోనే తేలిపోయిందని ఎంపీ రవిచంద్ర ఎద్దేవా చేశారు గతంలో కాంగ్రెస్ పాలనలో మాదిరిగానే ఎరువులు,మంచి నీళ్ల కోసం క్యూలు కడుతున్న మార్పు స్పష్టంగా కనబడుతున్నదన్నారు.పోలవరం గోదావరి-బనకచర్ల అక్రమ ప్రాజెక్ట్ ప్రతిపాదనను పార్లమెంట్ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు.ఖమ్మం రామకృష్ణారావు ఆర్వోబీ, నిజామాబాద్ జిల్లాలో నెలకొన్న రైల్వే సమస్యలపై మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42%రిజర్వేషన్స్ రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చడం ద్వారా అమలు చేసి తీరాల్సిందేనని తమ పార్టీ విధానాన్ని పలుమార్లు స్పష్టం చేశామన్నారు.కాంగ్రెస్ ఎన్నికలకు ముందు,ఆ తర్వాత ఇచ్చిన 432 హామీల అమలునకు అన్ని వర్గాల ప్రజల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తున్నామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.బీఆర్ఎస్ తెలంగాణ కోసమే పుట్టిందని, తెలంగాణ ప్రజలు,రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్య తీవ్రతను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించడంలో రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు కనీస ప్రయత్నం చేయలేదని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.పార్లమెంట్ సమావేశాలు కొనసాగినా, వాయిదా పడినా కూడా ఎరువుల సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచడం ద్వారా సాధిస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

## టి జి ఐ సెట్ 2025 : ఎంబీఏ ఎంసీఏ కోర్సుల కోసం కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త





తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, TGICET-2025 కౌన్సిలింగ్ ప్రక్రియ MBA మరియు MBAకోర్సులలో ప్రవేశాల కోసం సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ (22-08-2025) రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని హెల్ప్ లైన్ సెంటర్లలో ఒకేసారి ప్రారంభం అవుతుంది. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెల్ప్ లైన్ సెంటర్లో కౌన్సిలింగ్ మొదలవుతుంది. సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియ అధికారుల పర్యవేక్షణలో క్రమబద్ధంగా కొనసాగనుంది. Phase - 1 షెడ్యూల్ ఆన్‌లైన్ ఫైలింగ్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ ? 20-08-2025 నుండి 28-08-2025 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ 22-08-2025 నుండి 29-08-2025 వరకు (27-08-2025 మినహాయించి) ఆప్షన్ ఎంట్రీ ? 25-08-2025 నుండి 30-08-2025 వరకు ఆప్షన్ ఫ్రీజింగ్ ? 30-08-2025 సీట్ల ప్రొవిజనల్ అలాట్‌మెంట్ ? 02-09-2025లోపు ట్యూషన్ ఫీజు చెల్లింపు %ధ% స్వీయ రిపోర్టింగ్ ? 02-09-2025 నుండి 05-09-2025 వరకు చివరి ఫేస్ షెడ్యూల్ ఆన్‌లైన్ ఫైలింగ్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ ? 08-09-2025. సర్టిఫికేట్ వెరిఫికేషన్ ? 09-09-2025 ఆప్షన్ ఎంట్రీ (Options Entry) ? 09-09-2025 నుండి 10-09-2025 వరకు ఆప్షన్ ఫ్రీజింగ్ ? 10-09-2025 సీట్ల ప్రొవిజనల్ అలాట్‌మెంట్ ? 13-09-2025లోపు ట్యూషన్ ఫీజు చెల్లింపు %ధ% స్వీయ రిపోర్టింగ్ ? 13-09-2025 నుండి 15-09-2025 వరకు.అలాట్ అయిన కాలేజీలలో రిపోర్టింగ్ ? 15-09-2025 నుండి 16-09-2025 వరకు స్పాట్ అడ్మిషన్స్ %వీధా , విజూ -% ప్రైవేట్ అన్ యూడెడ్ కళాశాలలు 15-09-2025 నుండి గైడ్‌లైన్స్ %ు+×జుు% అధికారిక వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంటాయి ప్రిన్సిపాల్ డా. బైరిప్రభాకర్ తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకునే ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలి. సరైన ఆప్షన్ల ఎంపిక చేసుకో వడంలో జాగ్రత్తగా ఉండాలి. %వీధా% మరియు %వీజూ% కోర్సులు నేటి డిజిటల్, కార్పొరేట్ ప్రపంచంలో విస్తృత అవకాశాలను కల్పిస్తాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి కెరీర్ సాధించవచ్చు. అలాగే విద్యార్థులు తమ డాక్యుమెంట్లు ముందుగానే సిద్ధం చేసుకుని, సమయపాలన పాటించి కౌన్సిలింగ్‌లో పాల్గొనాలని ప్రత్యేకంగా సూచిస్తున్నాను అని ఆయన తెలిపారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో తగ్గేదిలే అంటున్న మహిళా పోలీస్ నారీమణులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల లో కేవలం రిసెప్షన్, కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహించే మహిళా పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మహిళలను అన్ని రకాల విధులను అప్పగించడం జరుగుతోంది. ఈ ఇందులో భాగంగా హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా పోలీసులు గత అర్ధరాత్రి స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ మేము అన్ని విధులు నిర్వహిస్తామని తగ్గేదులే... అంటున్నారు మహిళా పోలీసులు.



## తెలంగాణకు యూరియా అందించాలని కేంద్ర మంత్రి నడ్డాకు బీఆర్ఎస్ వినతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రానికి సరిపడ యూరియాను తక్షణమే సరఫరా చేయాలని, యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు తక్షణమే తొలగించాలని కోరుతూ. కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖామంత్రి జేపీ నడ్డాను ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు కేఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర అందజేశారు.



## ముదిగొండ ప్రభుత్వ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీఓ

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీఓ వాల్మీకి కిషోర్

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 21

ముదిగొండ మండలంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ఎంపీఓ వాల్మీకి కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయన హాస్టల్ వసతులను, వంటగదిలోని పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వైద్య సదుపాయాలు, ఇతర సౌకర్యాల గురించి హాస్టల్ నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, మెనూ, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. వసతి గృహంలో మరిన్ని సౌకర్యాలను కల్పించి, విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఎంపీఓ తనిఖీతో హాస్టల్ సిబ్బంది అప్రమత్తమయ్యారు.






## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెల్దండ నిత్యానందరావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు కుటుంబ సమేతంగా భద్రకాళి దేవాలయాన్ని సందర్శించారు.ఆయన వెంట వరంగల్ జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ గంపా సతీష్, సునంద, ధర్మకర్త తొనుపునూరి వీరన్న, శ్రీ ఒరుగంటి పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.



## రామన్నపేటశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి, మేయర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జై శ్రీమన్నారాయణ, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, రామన్నపేట, వరంగల్ నందు దేవాదాయ ధర్మాదాయ శాఖా కొండా సురేఖ , గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి లు దేవాలయం లోనీ కాన్ఫరెన్స్ హాల్, కల్యాణ మండపం పై హాలు వంట శాల నిర్మాణం కోసం శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమము లో గోపాల నవీన్ రాజు , నగర ప్రముఖులు, అనీల్ , పరిశీలకులు , దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ ఈ ఓ ఎలపాటి రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరమ్ శ్రీనివాస చార్యులు తెలిపారు.



## కరీమాబాద్ రంగసాయిపేట సబ్‌స్టేషన్ పరిధిలోని శిధిలావస్థలో ఉన్న ఎలక్ట్రికల్ స్తంభాలను మర్మత్తు చేయాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కరీమాబాద్ రంగసాయి పేట సబ్‌స్టేషన్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న కరెంటు ఇనుప స్థంభములను వంగిన స్తంభములను వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిగా అమర్చాలని నాణ్యమైన కరెంటు సరఫరా నిత్యం విద్యుత్ అధికారులు పంపిణీ కి చొరవ చూపించా సెప్టెంబర్ 1 వ తారీఖున సబ్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టుతామని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు గురువారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూజారి విజయ్ అధ్యక్షతన జరిగిన సమావేశం నకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి విచ్చేసి మాట్లాడినారు డివిజన్లో పాత కాలంలో వేసిన కరెంట్ స్తంభములు ఎప్పుడు కూలిపోతుందోనని ఇనుప స్తంభం లు వర్షం కురిసినప్పుడు షాక్ ఇవ్వడం జరుగుతుందని కొన్ని స్తంభాల వద్ద కొన్ని సందర్భాలలో మంటలు చెలరేగినాయని లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు విన్నవిచ్చిన ఫలితం కాన రావడం లేదని ఆయన అన్నారు తరచూగా కరెంటు నిలిచిపోవడం వలన విద్యార్థులు కుటీర పరిశ్రమలపై ఆధారపడిన వారు ఇబ్బందులు పడుతున్నారని పైన పేర్కొన్న సమస్యలను విద్యుత్ అధికారులు ఒకటో తారీకు లోపు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టుతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పూజారి విజయ్ వనం కుమార్ నాయకులు పోశాల గౌతం శెట్టి మోహన్ సాదుల రంజిత్ పోలేపాక రాజన్ బాబు గజ్జి సాంబయ్య పోలె పాక మల్లేశం తౌటం నరసింహ కళ్యాణపు వెంకటేశ్వర్లు అన్న శ్రీనివాస్ గోనె మధు చీర రమేష్ చింతపట్ల ప్రశాంత్ కోరే సాంబమూర్తి మంద బాబులు



# ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రూ.5.87 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆమె మాట్లాడారు.ఈ పనుల్లో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో రూ.4.87 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, బస్తీ దవాఖాన, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణాలు ఉన్నాయి. అదేవిధంగా ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో రూ.1 కోటి వ్యయంతో మాషుక్ రబ్బానీ దర్గాలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.

తర్వాత జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమైందని, కార్డులు పొందిన వారికి వెంటనే అన్ని పథకాలు వర్తిస్తాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఈ సంవత్సరం 3,500 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు పౌష్టికాహారం అందించడమే లక్ష్యమని, రామకృష్ణ మిషన్ అక్షయపాత్ర సహకారంతో మొదటి విడతలో 123 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.వరంగల్‌ను హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేయడానికి మామునూరు విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 6,815 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు.

# జిల్లా సంక్షేమ అధికారి కోదురుపాక అంగన్వాడీ కేంద్రన్ని ఆకస్మిఖ తనిఖీ

## రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఐసిడిఎస్ పరిధిలోని బోయినిపల్లి మండలం కోదురుపాక సెక్టర్ అంగన్వాడి ఒకటి మరియు నాలుగవ కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఇచ్చట అంగన్వాడి కేంద్రంలలో పిల్లల బాలింతల గర్భిణీల రిజిస్టర్ చెక్ చేశారు మరియు పిల్లలకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి వివరించారు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాలు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు సక్రమంగా అందజేయాలని ఎటువంటి పొరపాట్లు చేయకూడదని టీచర్లకు మరియు పిల్లలకు తల్లులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కొదురుపాక ఒకటవ మరియు నాలుగవ సెంటర్ అంగన్వాడి టీచర్లు పద్మ చంద్రకళ ఆయలు గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు వినాయక నవరాత్రి ఉత్సవాలు

## సెప్టెంబర్ 6న వేములవాడ లో నిమర్జనం వైభవంగా జరిగేలా ఏర్పాట్లు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న గుడి గెస్ట్ హౌస్ సమావేశం మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ నిమర్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బీ గితే లతో కలిసి సమావేశం గత ఏడాది పోలీస్ శాఖ ద్వారా సుమారు 300 రిజిస్ట్రేషన్ చేసుకుని 100 రేజిస్ట్రేషన్ లేకుండా మొత్తం 400 విగ్రహాలు నిమర్జనం చేసినట్లు ఈ సారి విగ్రహాలు మరింత పెరగ వచ్చునని తెలిపారు నిమర్జనం కు గణేష్ వాహనాలు వచ్చే రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు వినాయక నవరాత్రి ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా సందర్భంగా డీజే క్రాకర్స్ కు అనుమతి ఇవ్వవద్దని అన్నారు నిమర్జనం వద్ద లైటింగ్ త్రాగునీటి సరఫరా బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు నిమర్జన పాయింట్ వద్ద అవసరమైన మేర గజ ఈత గాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా ప్రతి పాయింట్ వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిమర్జనాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ గణేష్ మండపాలలోని విగ్రహాలకు జిపిఎస్ జియో ట్యాగింగ్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు గణేష్ నిమర్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించు కోవాలని గణేష్ విగ్రహం నిమర్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని నిమర్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు గణేష్ నిమర్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని త్రాగునీటి సరఫరా లైటింగ్ బ్యారికేడ్ల ఏర్పాటు మెడికల్ క్యాంపు, సాంస్కృతిక కార్యక్రమాలు మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు నిమర్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ బెల్టు షాపులు మూసి వేయాలని అన్నారు ప్రతి గణేష్ విగ్రహానికి టోకెన్ అందించి నిమర్జన సమయంలో వాటి మూమెంట్ మానిటరింగ్ చేయాలని అన్నారు.





# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో, మాయమాటలు చెప్పి చోరీలకు పాల్పడుతున్న నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు.

ఫిబ్రవరి 26న భిక్కనూరులోని దత్తాత్రి వెదురుబొంగుల షాప్?లో ఉన్న ఉరే లక్ష్మి వద్దకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి షాప్ పేరుపై నీకు లోన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పారు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న మూడు తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు పలు ఆధారాలు సేకరించారు. గురువారం టోల్?గేట్? వద్ద ఒకరిని, కామారెడ్డిలో ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా.. చోరీ చేసిన విషయాన్ని ఒప్పుకున్నారు. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ముఖ్యేడ్?కు చెందిన అఫ్సాన్ అహ్మద్ షేక్, ఉద్గిర్ కి చెందిన ఫహీమాబేగం, నాగాపూర్ సిటీకి చెందిన కబీరుద్దీన్?, అబ్దుల్ రహ్మాన్ షేక్, నాగపూర్?కు చెందిన దీపక్ కిసాన్ సాలుంకేలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి 3 తులాల పుస్తెల తాడు, రెండు కార్లు, ఒక బైక్, మొబైళ్లను స్వాధీన పరచుకున్నారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోరీలు..

వీరిపై ఏడాది జనవరి నుండి ఆదిలాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలో చోరీలకు సంబంధించి 8 నేరాలను ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు అఫ్సాన్ అహ్మద్ షేక్ గతంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలో దాదాపు 60 వరకు దొంగతనాలు, అటెన్షన్ డైవర్షన్ దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. ఇతని గురించి ఆదిలాబాద్, నిర్మల్, హైదరాబాద్, సిద్దిపేట జిల్లాలకు సంబంధించిన పోలీసులు గాలింపు చేపట్టినా చిక్కలేదన్నారు. కేసు ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి సబ్?డివిజన్? ఏఎస్పీ చైతన్య రెడ్డి, భిక్కనూరు సీఐ సంపత్, ఎస్సై ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు



# మెగా డీఎస్సీ నియామకాలలో పారదర్శకత లేకపోవడం - కూటమి ప్రభుత్వంపై అభ్యర్థుల ఆందోళనలు

**నీలాగిరి వార్త ఆగష్టు 21**

ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు నజీర్ అహమ్మద్ మునిసిపల్ కార్యాలయంలో ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెగా డీఎస్సీ పేరుతో కూటమి ప్రభుత్వం చేపట్టిన నియామకాల ప్రక్రియలో అనేక లోపాలు, పారదర్శకత లోపం స్పష్టంగా బయటపడుతున్నాయని విమర్శించారు. సాధారణంగా డీఎస్సీ పరీక్షల అనంతరం మెరిట్ లిస్ట్, కేటగిరీ వారీ కటాఫ్ మార్కులు ప్రకటించడం సర్వసాధారణం. కానీ ఈసారి మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు మెరిట్ లిస్ట్‌ను ప్రకటించకపోవడం, కటాఫ్ వివరాలు దాచిపెట్టడం వల్ల అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని తెలిపారు. అభ్యర్థులు సబ్జెక్ట్ వారీగా తాము ఎక్కడ నిలిచారన్న స్పష్టత లేక కౌన్సిలింగ్‌కు సిద్ధం కావలేకపోతున్నారు. రోస్టర్, రిజర్వేషన్ల అమలుపై కూడా ప్రభుత్వం ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం పారదర్శకతా సూత్రాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో రిజర్వేషన్లు, రోస్టర్ ప్రకారం కౌన్సిలింగ్ జరిగేదని, కానీ ఈసారి ఆ విధానం పూర్తిగా కనుమరుగైందని విమర్శించారు.

అదే విధంగా, 60 వేలమంది అభ్యర్థులు టెట్ మార్కులు తప్పుగా నమోదు చేశామంటూ దరఖాస్తు చేసుకున్నారని ప్రభుత్వం చెప్పడం అసత్యం అని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారని వివరించారు. ఇంకా టెట్ క్వాలిఫై కాని అభ్యర్థులకూ మార్కుల సవరణకు అవకాశం ఇవ్వడం నియామక ప్రక్రియలో విశ్వసనీయత కోల్పోయే పరిస్థితి తీసుకొచ్చిందని అన్నారు.

ఈ సందర్భంలో మునిసిపల్ వైస్ చైర్మన్ %ఉ% నియోజకవర్గ యువజన విభాగఅధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ ప్రభుత్వం ముందు కొన్ని కీలకమైన డిమాండ్లు ఉంచారు. వెంటనే జిల్లా మరియు సబ్జెక్ట్ వారీగా మెరిట్ లిస్ట్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించాలని, కటాఫ్ మార్కులు పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేయాలని, అలాగే రోస్టర్, రిజర్వేషన్ వివరాలు స్పష్టంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నియామక ప్రక్రియ ప్రతి దశ కూడా పబ్లిక్ డొమైన్‌లో ఉండాలని, లేకపోతే అభ్యర్థుల హక్కులను కాపాడటానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటానికి సిద్ధమని స్పష్టం చేశారు.



ఇట్లు
నజీర్ అహమ్మద్,
మునిసిపల్ వైస్ చైర్మన్,
నియోజకవర్గ యువజన విభాగఅధ్యక్షులు,
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,
ఎమ్మిగనూరు.

# నేడు విద్యుత్కు అంతరాయం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని తురువోలు 11 కెవి పీ దర్ పరిధిలో ఆర్ డి ఎస్ ఎస్ పనులు చేయుటకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరావు తెలిపారు. దీంతో చీడికాడ, తురువోలు, తంగుడు బిల్లి, అర్జునగిరి, జి కొత్తపల్లి, పెద గోగాడ, వరాహపురం, జేబీపురం, తుని వలస, చుక్కపల్లి, చెట్లుపల్లి గ్రామాల్లో విద్యుత్ కు అంతరాయం కలుగుతుందన్నారు. ఇంకా సౌకర్యంకు చింతిస్తూ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



# నకిలీ ఎరువులు అమ్ముతున్న డీలర్ పై ఫిర్యాదు!

## అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడుతున్న ఎరువుల డీలర్ !

## విజిలెన్స్ దాడులతో బయటపడ్డ బాగోతం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం పెద వెలమ వీధిలో గల శ్రీ లక్ష్మీదేవి ఫెర్టిలైజర్స్ పై విజిలెన్స్ అధికారులు గత రాత్రి మెరుపు దాడులు చేశారు. ఎరువులు అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడుతున్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు విజిలెన్స్ సీఐ రమణయ్య బృందం దాడులు జరిపారు. ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి అవసరమైన డిఏపి కు బదులు స్పీక్ ప్రాం నాసిరకం ఎరువులను ఒరిజినల్ డి ఏ పి సంచుల్లో నింపి అధిక ధరలకు అమ్ముతూ రైతాంగాన్ని మోసం చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. స్టాక్ రిజిస్టర్లు, అనుమతులు లేని అదనపు గోదాముల పై అధికారులు గత అర్థరాత్రి వరకు సోదాలు జరిపారు. మధ్యవర్తుల సమక్షంలో శ్రీ లక్ష్మీదేవి ఫెర్టిలైజర్స్ యాజమాన్యంపై చర్యలు చేపట్టేందుకు చోడవరం పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ బృందంతో పాటు స్థానిక వ్యవసాయాధికారి ఈ పావని, ఏఈఓ బి కిరణ్ పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీలో చేరిన రుద్రావరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణా దేవరావు

## - కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కెకె మహేందర్రెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు ఆయనకు ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వారు రేగులపాటి కృష్ణదేవరావు గతంలో వేములవాడ ఎమ్మెల్యేలుగా గెలిచినవారు కనీసం చూద్దామంటే కనిపించేదని కానీ ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన నెరవేరుస్తూ ముందుకు పోతానని పేర్కొన్నారు.





# రుద్రంగి నూతన గృహ ప్రవేశ వేడుకలో బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో లోని రుద్రంగి మండల కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ గంటె ప్రశాంత్ యాదవ్ నూతన గృహ ప్రవేశ వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి రుద్రంగి మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి సరిత గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ మాడీ శెట్టి ఆనందం గంగం మహేష్ మంచే రాజేశం తలారి నర్సయ్య మరిగడ్డ సరేష్ ఉప్పులుటి గణేష్ సింగరపు గంగారాం కొడిగంటి శ్యామ్ పాల్గొన్నారు





# గంజాయి అక్రమ రవాణా కేసులో 4 గురు ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 1,00,000/- జరిమానా - ఎస్పి తుహీన్ సిన్హా

**అనకాపల్లి (చీడికాడ) నీలగిరి వార్త ప్రతినిధి**



గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితులు జాజిమొగ్గల రమణ, దారపు మాణిక్యం, జాజిమొగ్గల సూకరాజు, కిరణం పల్లి భూలోక లకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ?1,00,000/- జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్షను కూడా విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి హరి నారాయణ గురువారం తీర్పు వెలువరించారు.ఈ సంఘటనకు సంబంధించి అనకాపల్లి జిల్లా ఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.2015 మార్చి 12 న ఉదయం 6 గంటల సమయంలో, చీడికాడ ఎస్సై డి విశ్వనాథం సిబ్బందితో కలిసి కోనాం గ్రామ బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ వద్దకు పక్కా సమాచారం పై వెళ్లగా అక్కడ చీడికాడ మండలంలోని బైలపూడి గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు నాలుగు గోనె బస్తాల ప్రక్కను పెట్టి కూర్చొని ఉన్నారన్నారు. పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద 120 కిలోల గంజాయి పట్టుబడింది. చీడికాడ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 14/2015 నమోదు చేసారు.నిందితులు పాడేరు చుట్టుపక్కల ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి గోనే బస్తాల్లో తెస్తుండగా పై నలుగురు ను. పోలీసులు మధ్యవర్తుల సమక్షంలో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఎస్సై డి. విశ్వనాథం దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యు.వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాల ఆధారంగా గౌరవ న్యాయస్థానం నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ?1,00,000/- జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై డి. విశ్వనాథం, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్.వెంకటరావు, చీడికాడ పోలీసులకు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి ఈ విజయానికి చేసిన కృషికి అభినందనలు తెలిపారు.

# ఒలింపిక్స్ కోసం బిడ్ వేయండి

## భారత్‌కు ఆస్ట్రేలియా మద్దతు

2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ బిడ్ వేయడానికి సిద్ధమవుతుండగా, ఆ దిశగా ఆస్ట్రేలియా తమ మద్దతును ప్రకటించింది. అహ్మదాబాద్‌ను కేంద్రంగా చేసుకుని భారత్ ఈ మహా క్రీడా సమరాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో భారత్‌కు కావాల్సిన సహకారం అందించేందుకు తాము ముందుంటామని ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ వెల్లడించారు.భారీ క్రీడా సమరాల నిర్వహణలో మాకు విస్తృత అనుభవం ఉంది. భారత్‌తో భాగస్వామ్యం కలగాలని కోరుకుంటున్నాం. ఆస్ట్రేలియా ఇప్పటికే 2032 ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతోంది. భారత్ కూడా కామన్వెల్త్, ఆసియా గేమ్స్, ఒలింపిక్స్ నిర్వహణపై అడుగులు వేస్తుండటం సంతోషకరం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఆస్ట్రేలియా సంస్థ డిజైన్ చేసింది. కాబట్టి భారత్‌కు ఈ మహా ఈవెంట్‌ను నిర్వహించడంలో పెద్ద అడ్డంకులు ఉండవు" అని ఆయన అన్నారు.ఆస్ట్రేలియా ఇప్పటికే రెండుసార్లు ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. 1956లో మెల్‌బోర్న్‌లో, 2000లో సిడ్నీలో పోటీలు జరిగాయి. ఇక 2032 బ్రిస్బేన్ ఒలింపిక్స్ కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా 1982, 2006, 2018లో కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించింది. ఈ అనుభవంతో భారత్‌కు కావాల్సిన సాయం అందిస్తామని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. భారత్ బిడ్‌కు ఆస్ట్రేలియా ఇచ్చిన ఈ మద్దతు, ఇరుదేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది.

# ముంబై కెప్టెన్సీకి రహానే గుడ్ బై



ఒకవైపు భారత క్రికెట్ జట్టులో కొత్త మార్పులు జరుగుతున్నాయి, ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లోనూ అదే జరుగుతోంది. అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేశాడు. అయితే అతను ముంబై జట్టు కోసం ఆడటం కొనసాగిస్తానని కూడా స్పష్టం చేశాడు. అతనితోపాటు, చెతేశ్వర్ పుజారా కూడా రాబోయే దేశవాళీ సీజన్‌లో అందుబాటులో ఉంటాడు. ఇప్పుడు ఒక యువ ఆటగాడికి జట్టును అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందని రహానే భావిస్తున్నాడు. ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పాడు. కొత్త రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. అంతకుముందు అజింక్య రహానే ముంబై కెప్టెన్సీని వదిలేస్తూ,"ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం. దానితో ఛాంపియన్‌షిప్ గెలవడం గౌరవంగా భావిస్తున్నాను. కొత్త సీజన్ సమీపిస్తున్నందున, ఇప్పుడు కొత్త కెప్టెన్‌ను సిద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను. అందుకే కెప్టెన్‌గా కొనసాగకూడదని నిర్ణయించుకున్నాను." అని అన్నాడు. అంతేకాకుండా, తాను ఆటగాడిగా ముంబై తరపున ఆడటం కొనసాగిస్తానని, వచ్చే సీజన్‌లో ఆడటానికి ఆసక్తిగా ఉన్నానని అజింక్య రహానే చెప్పాడు. అజింక్య రహానే 70 మ్యాచ్‌లలో ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించాడు, మరోవైపు, అతను తన 18 సంవత్సరాల దేశవాళీ కెరీర్‌లో ముంబై తరపున 186 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు.క్రికెట్‌బజ్ ప్రకారం, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు మాట్లాడుతూ,"పుజారా రాబోయే రంజీ సీజన్‌లో ఆడటానికి ఆసక్తి చూపించాడు. ఇది మాకు మంచి వార్త, ఎందుకంటే అతని అనుభవం జట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పుజారా భారతదేశం తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడని, జూన్ 2023 తర్వాత అతనికి టీమ్ ఇండియాలో చోటు దక్కలేదు. ఇటీవల, చెతేశ్వర్ పుజారాను సెలెక్టర్లు దిలీప్ ట్రోఫీ కోసం వెస్ట్ జోన్ జట్టులో ఎంపిక చేయలేదు. దీనికి కారణం చెబుతూ, సెలెక్టర్లు యువ జట్టును తయారు చేయాలనుకుంటున్నామని చెప్పారు. రంజీ సీజన్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభమవుతుంది, ఇక్కడ మొదటి మ్యాచ్‌లో సౌరాష్ట్ర కర్ణాటకతో తలపడుతుంది.



## పాకిస్థాన్ తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదు

పాకిస్థాన్?తో జరిగే ఎలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనకూడదని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ద్వైపాక్షిక పోటీ?లో భాగంగా పాకిస్థాన్? జట్టు భారత్?కు వచ్చేందుకు అనుమతి ఇవ్వబోమని తేల్చి చెప్పింది. అయితే అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్?తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ క్రమంలోనే త్వరలో జరగబోయే ఆసియా కప్?లో భారత్?ను ఆడకుండా అడ్డుకోబోమని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు భారత్?-పాకిస్థాన్? అంతర్జాతీయ మ్యాచ్?లపై కొత్త విధానాన్ని ప్రటించింది. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. అయితే, ఒలింపిక్? ఛార్టర్? ప్రకారం అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాకిస్థాన్?తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఇలాంటి టోర్నమెంట్?లో భాగంగా పాకిస్థాన్?లో పర్యటించేందుకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించగా, అప్పటి పరిస్థితుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

# సంజూ కోసం రెండు ఫ్రాంచైజీల పోటీ



ఐపీఎల్ 2026 కోసం ఫ్రాంచైజీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించేశాయి. ఇంటర్నల్ ట్రేడింగ్‌లో భాగంగా ఆటగాళ్లను మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సంజూ శామ్సన్ కోసం ఇప్పుడు రెండు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నాయి. సంజూ శామ్సన్ కోసం కొత్తగా కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరసారాలు మొదలెట్టింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఐపీఎల్ 2026 కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. అందుకే ఈ జట్టు యాజమాన్యం ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శామ్సన్‌పై కన్నేసింది. సంజూ శామ్సన్‌కు కెప్టెన్‌గా మంచి అనుభవం ఉండటమే కాకుండా అద్భుతమైన బ్యాటర్ కమ్ వికెట్ కీపర్. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్‌ఆర్ జట్టు ఇతడిని 18 కోట్లకు రిటైన్ చేసుకుంది. మరిప్పుడు సంజూని వదులుకుంటుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్ యాజమాన్యం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఓ ఆఫర్ చేసింది. సీఎస్కేకు చెందిన ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, శివమ్ దూబేను ఇస్తే సంజూని ఇస్తామని చెప్పింది. అయితే రవీంద్ర జడేజాను వదులుకునేందుకు ఇష్టం లేని సీఎస్కే ఈ ఆఫర్ నిరాకరించింది. దాంతో ఇప్పుడు సంజూ కోసం కోల్‌కతా నైట్‌రైడర్స్ బేరాలు మొదలెట్టింది.కోల్‌కతా నైట్‌రైడర్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లు రమణదీప్ సింగ్, రఘువంశీని ఇచ్చేసి సంజూ శామ్సన్‌ని తీసుకోవాలనుకుంటోంది. అదనంగా 11 కోట్లు కూడా ఇస్తుంది. ఎందుకంటే కేకేఆర్ ఇవ్వాలనుకున్న ఆటగాళ్ల విలువ 7 కోట్లు కాగా సంజూ శామ్సన్ ట్రేడ్ విలువ 18 కోట్లు. కేకేఆర్ చేసిన ప్రతిపాదన ఆర్‌ఆర్ జట్టుకు బాగానే గిట్టుబాటవుతుంది. ఎందుకంటే రమణదీప్ వంటి మంచి ఫినిషర్ రావడమే కాదు 11 కోట్లు కలిసొస్తాయి.అందుకే కేకేఆర్ చేసిన ఆఫర్ రాజస్తాన్ రాయల్స్ ఒప్పుకునే అవకాశం కన్పిస్తోంది. సంజూ శామ్సన్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి తనను రిలీజ్ చేయాలంటూ స్వయంగా కోరుకున్నాడు. అందుకే సంజూ కోసం వివిధ ఫ్రాంచైజీలు ప్రయత్నాలు ప్రారంభించాయి. ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తరువాత కెప్టెన్‌ను తప్పించి ఘోరమైన తప్పు చేసినట్టుగా విమర్శలు ఎదుర్కొంటున్న కేకేఆర్ జట్టుకు అర్జెంటుగా మంచి అనుభవం కలిగిన కెప్టెన్ కమ్ బ్యాటర్ అవసరం. సంజూ శామ్సన్‌లో ఈ లక్షణాలు ఉండటమే కాకుండా మంచి కీపర్ కూడా కావడంతో కేకేఆర్‌కు మరింత లబ్ది చేకూరనుంది. అందుకే సంజూ కోసం కేకేఆర్ గట్టిగా ప్రయత్నించవచ్చు.



## శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగింది

## పాకిస్థాన్‌లో ఉండుంటే ఉన్నత స్థాయి గౌరవం దక్కేది

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ



ఆసియా కప్ 2025 జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను ఎంపిక చేయకపోవడం ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం భారత్‌లోనే కాకుండా పాకిస్థాన్‌లో కూడా దీని గురించి చర్చిస్తున్నారు. ఆసియా కప్ జట్టు నుంచి నుంచి శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ వంటడి ఆటగాళ్లను తప్పించడంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శ్రేయస్ అయ్యర్‌కు అన్యాయం జరిగిందని.. ఈ ఆటగాళ్లు పాకిస్థాన్‌లో ఉండుంటే వారికి ఉన్నత స్థాయి గౌరవం దక్కేదని ఆయన అన్నారు.ఆసియా కప్ కోసం భారత్ ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీలకు చోటు దక్కకపోవడంపై బాసిత్ అలీ తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. 17 మ్యాచ్‌లలో 50.33 సగటు, 175.07 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేసి ఈ సీజన్‌లో ఆరో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అయినప్పటికీ శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో చోటుదక్కకపోవడం గమనార్హం.కమ్రాన్ అక్మల్‌తో కలిసి ఓ యూట్యూబ్ షోలో బాసిత్ అలీ మాట్లాడుతూ.."శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ పాకిస్థాన్‌లో ఉండుంటే వారు 'ఏ' కేటగిరీలో ఉండేవారు" అని అన్నారు. "అయ్యర్‌కు అన్యాయం జరిగింది. అతను జట్టులో ఉండాల్సింది" అని బాసిత్ అలీ అన్నారు.భారత్‌కు ఏ జట్టు గట్టి పోటీ ఇస్తుందో కూడా బాసిత్ అలీ పేర్కొన్నారు. ఈ విషయంలో పాకిస్థాన్ పేరు చెప్పకుండా శ్రీలంకను పేర్కొనడం విశేషం. "భారత జట్టు చాలా పటిష్టంగా ఉంది, వారికి శ్రీలంక మాత్రమే పోటీ ఇవ్వగలదు" అని ఆయన అన్నారు.ఆసియా కప్‌లో భారత్ తమ మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి. ఆ తర్వాత భారత్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను సెప్టెంబర్ 19న అబుదాబిలో ఒమన్‌తో ఆడనుంది.

...



# శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో అక్కినేని నాగచైతన్య, శోభిత దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో నాగచైతన్య దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. సినీ దర్శకుడు తివిక్రమ్ శ్రీవారిని దర్శించుకున్నారు.

# దర్శకత్వం లోకి నేహాశర్మ



చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ. ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ- ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకు నేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ లీడింగ్ ఓటీ-టీ- ఎ-లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి.మరి అజయ్ దేవ్‌గన్ టీ-ం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ- అమాంతం పెరిగిపోతుంది. సిద్ధాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు- సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట.

# విశ్వంభర వాయిదాతో అనిల్‌లో ఆనందం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న విశ్వంభర సినిమా రిలీజ్ డేట్ వాయిదా పడడంతో అనిల్ రావిపూడికి కలసి వచ్చిందన అంటున్నారు. 2026 సమ్మర్ లో దీన్ని రిలీజ్ చేస్తున్నామన్నారు. వీఎఫ్ ఎక్స్ భారీగా ఉందని.. అందుకే డిలే అవుతుందన్నారు. అనిల్ రావిపూడితో తీస్తున్న మెగా 157 మూవీ తర్వాతనే ఇది రాబోతోంది. మొన్నటి వరకు దానికంటే ముందే వస్తుందనే ప్రచారం ఉండేది. ఇప్పుడు రాకపోవడంతో అనిల్ రావిపూడికి పండగే. ఎందుకంటే తన సినిమా ముందే విడుదలవుతుందని భావిస్తున్నారు. ఆయన సినిమా వచ్చే సంక్రాంతికి ప్లాన్ చేస్తున్నారు. ఎందుకంటే తన సినిమా కంటే ముందు విశ్వంభర వచ్చి పెద్ద హిట్ అయి ఉంటే ఆ ప్రెషర్ అంతా అనిల్ మీద ఉండేది. విశ్వంభర కంటే అనిల్ సినిమా పెద్ద హిట్ కావాలనే ఒత్తిడి ఉండేది. కచ్చితంగా మెగా 157తో పెద్ద హిట్ ఇవ్వాలని మెగా ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వచ్చేది. ఎలా చూసినా అనిల్ కు ఇబ్బందే. ఇప్పుడు విశ్వంభర తన సినిమా తర్వాత వస్తోంది కాబట్టి ఎలాంటి టెన్షన్ లేకుండా తన సినిమాను రిలీజ్ చేసుకోవచ్చు. అనిల్ సినిమా ఏ మాత్రం హిట్ అయినా అది విశ్వంభరకు కలిసొస్తుంది. విశ్వంభర మార్కెట్ ఇంకా పెరుగుతుంది. కాబట్టి అనిల్ కు ప్రశంసలే తప్ప విమర్శలు రావన్నమాట.




# విశ్వంభర మరోమారు వాయిదా వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి

మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ- విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ- ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు.మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.

